303414

సాధనా దాసన్
మెరిసే దంతములకు
మరియు ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు
సాధన ఔషధాలయ, కలకత్తా-5

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No 506 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 56, సంచిక 278

విజయవాడ, సోమవారం 12-1-1970 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు 12 పైసలు

1898 నుండి ప్రసిద్ధి గాంచినది
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు,17

కాంగ్రెసు పార్టీ కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకోదు: మొరార్జీ ప్రకటన

ప్రజాస్వామ్యంలో విశ్వాసంగల పార్టీల సహకారానికై కృషి

న్యూఢిల్లీ, జనవరి 11:

ప్రజాస్వామ్యంలోను, నిబంధ విధానంలోను విశ్వాసం లేని కమ్యూనిస్టుపార్టీల మద్దతును తమపార్టీ కోరబోదని కాంగ్రెసుపార్టి నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇతర పార్టీల సహకారాన్ని కాంగ్రెసు కోరే విషయమై అహమ్మదాబాద్‌లో తాను ఇటీవల చేసిన ప్రసంగాన్ని శ్రీ మొరార్జీ విశదీకరిస్తూ ప్రజాస్వామ్యం, నిబంధ విధానాలలో విశ్వాసం గల పార్టీలతో మాత్రమే తాము పొత్తు కలుపగలమని చెప్పారు.

శ్రీ మొరార్జీ ఇంకా అంటూ పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంలోను, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోను, లేదా ఎన్నికలలో పోటీ చేయడంలోను ఇతర పార్టీల సహకారాన్ని కాంగ్రెసు కోరడంలో తప్పులేదు. కాని ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక విధానం, నిబంధ విధానాలలో కాంగ్రెసు పార్టికి గల నమ్మకం విశ్వాసానికి అనుగుణంగా సమష్టి కార్యక్రమం ప్రాతిపదికపై ఇతర పార్టీల సహకారం పొందడానికి కాంగ్రెసు సిద్ధపడుతుంది.

—:o:—

ప్రజాసమితిలో ఐకమత్య సాధన

కృషి కొనసాగుతున్నట్లు కరుణాశాసన సభ్యుల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 తెలంగాణా ప్రజాసమితిలోని చీలికను తీవ్రంగా పరిగణించి ప్రత్యేక తెలంగాణా సాధనకు అవసరమైన ఐకమత్యాన్ని సాధించవలసిందిగా ప్రజాసమితి కార్యకర్తలకు, అయిదుగురు తెలంగాణా శాసన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులు శ్రీ రాజమల్లు, శ్రీ కె. ఎస్. నారాయణ, శ్రీ జి. జగన్నాథరావు, శాసనమండలి సభ్యులు శ్రీ ఐ. లింగయ్య, శ్రీ కె. రామచంద్రారెడ్డి సంయుక్తంగా చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

విభేదాలను తొలగించి, ఐకమత్యాన్ని సాధించడానికి కచ్చితంగా మేము కృషి చేస్తున్నాం. కాని ఇంతవరకు మా కృషి ఫలించలేదు. అయితే తెలంగాణా ప్రజా సమితిలో ఐకమత్య సాధనకు మా కృషి ఇంకా కొనసాగిస్తాము. ప్రస్తుత దశలో, నిజిందరా బాదులో జరుగుతున్న సమావేశాలలో మేము పాల్గొనడం ప్రజాసమితిలో ఐకమత్య సాధన కృషికి దోహదకారి కాదని మేము భావిస్తున్నాం.

ఫిబ్రవరి 20 నుంచి ఉధృతంగా ఉద్యమం

తెలంగాణా ప్రజాసమితి మహాసభల విషయనిర్ణయ సంఘం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 11:

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 20వ తేదీలోగా అంగీకరించకపోతే, ఆనాటి నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనకై పోరాటాన్ని తీవ్రతరం చేయాలని తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గాన్ని సమితి మహాసభల విషయ నిర్ణయసంఘం ఒక తీర్మానంలో ఆదేశించింది.

విషయ నిర్ణయ సంఘ సమావేశంలో సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. సదాశివమోహన్ లూ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, తెలంగాణాలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు ప్రత్యేక తెలంగాణా కోర్కె ప్రతిబింబిస్తుందనీ, జయటిపారిదోడీ లేకుండాలూ ప్రాంతం వనరులను పూర్తిగా వినియోగించుకొని, మెరుగైన జీవితాన్ని కొనసాగించాలన్న తెలంగాణా ప్రజల కోర్కెకు అయిదు రూపకల్పనలనీ అన్నారు.

పోరాటంలో భారీఎత్తున పాల్గొనవలసినదిగాను, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోర్కెకు మద్దతునివ్వవలసినదిగా తమ పార్టీలకు నచ్చజెప్పవలసినదిగాను ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ దాటవేసే విధానం, శత్రువైఖరి దృష్ట్యా పోరాటాన్ని తీవ్రతరం చేయాడంటప్పు తెలంగాణా ప్రజలకు మార్గాంతరం లేదన్నారు.

శ్రీ ఎం. సత్యనారాయణ తీర్మానాన్ని బలపరచారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంటు సభ్యులు తెలంగాణపట్ల ఎంతో ఆసక్తిగా ఉన్నారనీ, వారిలో మెజారిటీ సభ్యులు తెలంగాణా ప్రజల కోర్కెలను అంగీకరించాలనీ అన్నారు. కొత్తగా ఏర్పాటయిన మేధోలయరాష్ట్రం మారిగిగా తెలంగాణాను రాష్ట్రంగా చేయాలన్న వాదాన్ని కూడా వారు సమర్థిస్తున్నారన్నారు.

రాజకీయ పార్టీగా సమితి: తీర్మానం ఉపసంహరణ

తెలంగాణా ప్రజాసమితిని రాజకీయ పార్టీగా మారాలన్న ఆనధికార తీర్మానాన్ని విషయ నిర్ణయసంఘసమావేశంలో ఉపసంహరించుకున్నారు.

ఈ విషయాన్ని సమితి రాష్ట్ర మండలి కొంత కాలం తర్వాత చర్చించగలదని సమితి అధ్యక్షుడుడాక్టర్ చెన్నారెడ్డి యిచ్చిన సలహామేరకు ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

శ్రీ ఎస్. గోపాలకృష్ణ యాదవ్ ప్రతిపాదించిన లూ తీర్మానంపై ప్రతినిధులు విరుద్ధ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డి. ఎం. కె. మాదిరిగా సమితిని రాజకీయ పార్టీగా మారాలని కొందరు గట్టిగా వాదించగా, ఈ విషయాన్ని తర్వాత పరిశీలించవచ్చునని మరి కొందరు వాదించారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సాధించడానికి వివిధ రాజకీయ పక్షాలకు వేదికగా ఉండడమే ప్రజాసమితి ప్రధానలక్ష్యమనీ, అందువల్ల దీనిని రాజకీయపార్టీగా మార్చరాదనీ కొందరు చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి తన శక్తిని సమితి సంపాదించుకొనడానికి అవసరమైన చర్యలను తీసికొనడం ఇప్పుడు ప్రధానమైనదనీ, అందుచేత తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందనీ కోరారు.

శ్రీ యాదవ్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రత్యేక తెలంగాణా లక్ష్యాన్ని సాధించడానికిగాను, ఆ తర్వాత కూడా ప్రధాన పాత్ర వహించడానికి సమితిని రాజకీయ పార్టీగా మార్చవలసి వున్నదన్నారు.

తెలంగాణా ప్రజాసమితి ఒక రాజకీయ పార్టీగా తయారు చేయాలని శ్రీ ఎస్. విద్యాసాగర్ హెచ్చరించారు.

సమితిని వివిధ రాజకీయ పార్టీకు వేదికగా చేయడం ద్వారానే సఫలం కాగలదని ఆయన చెప్పారు.

శ్రీ దేవుగోపాలరావు నిజామాబాద్ తీర్మానాన్ని బలపరచారు.

ఈ తీర్మానాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయాలని శ్రీ కె. యాదగిరిరావు కోరారు. శ్రీ భీష్మదేవ్ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.

ప్రత్యేక తెలంగాణా నిర్మాణానికు సమితి ప్రస్తుత రూపంలోనే కొనసాగాలని శ్రీ వరదాచారి చెప్పారు.

ప్రత్యేక తెలంగాణాను సాధించడానికి ఉద్యమం కొనసాగించే లక్ష్యంతో సమితి నిర్మాణం చేయబడిందని శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి అన్నారు.

ఆగ్నేయాసియా దేశాలకు ఆంధ్రనుంచి ఎగుమతులు

అవకాశాల పరిశీలనకు మంత్రి నాయకత్వాన ఏప్రిల్ లో బృందం ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 11 ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే వివిధ సరుకుల ఎగుమతికి గల అవకాశాలను పరిశీలించడానికి రాష్ట్ర ఎగుమతి అభివృద్ధి, వాణిజ్యం, గనుల శాఖల మంత్రి శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు నాయకత్వాన ఒక బృందం అసెంబ్లీ బడ్జెట్ సమావేశం అనంతరం వచ్చే ఏప్రిల్‌లో ఆగ్నేయాసియా దేశాలలో పర్యటిస్తుంది.

ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ హైనింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. పి. రామారావు, ఎగుమతుల అభివృద్ధి శాఖ డైరెక్టరు, మరో ఇద్దరు అధికారులు, సుమారు అరడజను మంది పారిశ్రామిక వేత్తలు ఉంటారు. ఈ బృందంతో వెళ్లాలనుకునే పారిశ్రామిక వేత్తలు తమ ఖర్చులను తామే భరించాలి.

వీరు శ్రీలంక, మలేసియా, సింగపూర్ థాయ్‌లాండ్, హాంకాంగ్, జపాన్‌లలో పర్యటిస్తారు. పచ్చిమిర్చి, పసుపు, ధనియాలు, ఇనుప సామాను, తీగ వస్తువులు, ఫెల్స్‌పార్ రోలింగ్ సామగ్రి మొదలైన 15 వస్తువుల ఎగుమతికి గల అవకాశాలను వీరు పరిశీలిస్తారు.

తమ పర్యటనలో ఆయా దేశాలలోని భారత రాయబార కార్యాలయాలతోను, ఇతర వాణిజ్య సంస్థలతోను సంబంధాలు పెట్టుకోగలమనీ, ఆంధ్రప్రదేశ్‌కు ఆ దేశాలతో వాణిజ్య సంబంధాలను మెరుగు చేయడానికి ప్రయత్నించగలమనీ శ్రీ అంకినీడు ప్రసాదరావు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

దర్గా ప్రసాద్ రాయ్

బీహార్ అసెంబ్లీ కొత్త కాంగ్రెస్ నాయకుడు

పాట్నా, జనవరి 11 : బీహార్ శాసన సభ కొత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ దర్గా ప్రసాద్‌రాయ్, ఉపనాయకుడుగా శ్రీ కేదార్‌పాండే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పార్టీ సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగింది.

ఈ సమావేశానికి బీహార్ కొత్త పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు 71 మంది శాసన మండలి సభ్యులు 22 మంది లూ మొత్తం 93 మంది పాల్గొన్నారని బీహార్ కొత్త కాంగ్రెస్ పి. సి. సి. వర్గం వారు చెప్పారు.

ఈ కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ పర్యవేక్షణలో లూ ఎన్నికలు జరిగాయి.

అంతకు ముందు శ్రీ బహుగుణ పేరు పేరుగా సభ్యులభిప్రాయాలను తెలిసికొన్నారు.

—:o:—

ఎ. కృష్ణస్వామి విద్యుచ్ఛక్తి బోరు కొత్త అధ్యక్షులుగా నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 11 : ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడుగా పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి నియమించబడ్డారు. ఆయన లూ నెల 17న పదవీ స్వీకారం చేస్తారు.

5 ఏళ్లు సర్వీసుగలగ్రాడ్యుయేట్లు ఆఫీసర్లుగా నియామకం

ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి రంగారావు నాయుడు వెల్లడి

వెల్లూరు, జనవరి 11 : ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ సర్వీసు రిక్రూటమెంటు బోర్డు ద్వారా ఎంపికయ్యే అభ్యర్థులకు సమాన హోదా సివిల్ సప్లయిస్ శాఖామంత్రి శ్రీ ఆనేం సంజీవరెడ్డి గారి అధ్యక్షతన ఆర్. ఎస్. ఆర్. హైస్కూలులో జరిగింది.

ఆంధ్ర మునిసిపల్ సబార్డినేట్ సర్వీసు వారి తృతీయ మహాసభ వెల్లూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనేం వెంకటరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

రెండు సర్వీసులకూ మునిసిపల్ పరిపాలన మంత్రి శ్రీ చెంచురామయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ, గ్రాడ్యుయేట్లు అంగీకరించే వేతనములు స్వీకరించి ఉన్నవారికి అధికార పదవులను ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

మునిసిపల్ ఉద్యోగులు రాజకీయములలో పాల్గొనరు చేసుకొని సెక్రటేరియట్‌కు తలవొప్పి కలిగించవద్దని అన్నారు. జీతములను పెంచు చేయుట గురించి మాట్లాడుతూ జీతాలు ఎట్లా ఎక్కువ అడుగుతున్నారు. ప్రజలకు సేవచేయుటకనే కోరికకూడా ఉండాలన్నారు.

పురపాలక సంఘ పన్నులు సక్రమంగా వసూలు చేయవలసినదిగా చెప్పారు.

శ్రీ ఆనేం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూ ఉంటేనే చేయుటకు ఆసక్తి ఉంటుందని, ప్రజలు కూడా వారిని అభినందిస్తారని, అట్టివారు సోషల్ సర్వీసు చేయుటకు కూడా అర్హులని అన్నారు.

శ్రీ ఆనేం వెంకటరెడ్డి మాట్లాడుతూ, మునిసిపాలిటీలకు తక్కువగా వస్తున్నదని, ఒక ఇన్‌కంటాక్సు, సేలుటాక్సు ఇతరవన్నుల నుంచి కూడా మునిసిపాలిటీలకు వాటా ఇవ్వవలసిందిగా కోరారు.

పన్ను వసూలు చేసినప్పటికీ కూడా ఆ పన్ను సర్దిన్‌సీట్‌లకు కూడా సరిపోకుండా ఉన్నది. గవర్నమెంటు ప్రొవిడెంట్ ఫండ్‌పై వచ్చే వడ్డీని జనరల్ ఫండ్‌లో కలుపకుండా ఆ డబ్బును ఆయా మునిసిపాలిటీలకు వచ్చేటట్లు చూడాలని కోరారు.

దీనికి ముందు ఆజమాబాద్ రెవిన్యూ ఆఫీసరు శ్రీ దీనదయాల్ స్వాగతం చెప్పారు. శ్రీ చిన్నమస్తాన్‌రావు (వీరాలి) శ్రీ పల్లిఖాన్మద రావు (అనంతపూరు) శ్రీ ఎం. హనుమంతరావు (గుంటూరు) శ్రీ కె. సుబ్బారావు (విశాఖపట్టణ) ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఈ రెండుసభలకు కొందరుమంది డెలిగేట్లు హాజరయారు.

ప్రత్యేక తెలంగాణా వాద ఎం.ఎల్.ఏల సమావేశం

23 న ఎర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 11 : ప్రత్యేక తెలంగాణా కోరుతున్న శాసన సభ్యులు ఈ నెల 23వ తేదీన ఇక్కడ సమావేశం జరుపుతున్నారు.

వచే ఫిబ్రవరిలో రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో అనుసరించే వైఖరిని, వ్యూహాన్ని రూపొందించుకొనడానికి వీరు సమావేశం జరుపుతున్నారు.

తెలంగాణా ప్రజాసమితి ప్రధాన వారిక మహాసభ విషయ నిర్ణయ సంఘం సమావేశంలో పై విషయం వెల్లడైనదని శ్రీ పి. గోవర్ధనరెడ్డి నేడిక్కడ తెలియ జేశారు.

వచే బడ్జెట్ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్ణయాత్మకమైన వైఖరి తీసుకోవాలని తెలంగాణాకు చెందిన పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ విషయ నిర్ణయ సభ ఒక తీర్మానం ఆమోదించింది.

తెలంగాణా ఆందోళన సందర్భంగా పోలీసుల అత్యాచారాలు, కాలుల సంఘటనలపై న్యాయ నివారణ జరపాలన్న ఏకైక తీర్మానం కూడా ఆమోదించబడింది.

రష్యన్ భాషలో వాత్స్యాయన కామసూత్రాలు ప్రచురణ

మాస్కో, జనవరి 11 వాత్స్యాయనుని "కామ సూత్రాల" సంక్షిప్త గ్రంథం ఒకటి రష్యన్ భాషలోకి అనువదితమై ప్రచురించబడింది. త్వరలో అది ఇక్కడ విడుదల అవుతుంది.

భారతీయ సాంస్కృతిక వారసత్వంలోని మరొక అంశాన్ని రష్యన్ పాఠకులకు తెలియజేసేందుకేకాక, శాస్త్రీయ విజ్ఞానం కోసం వారి తపనను తీర్చేందుకు కూడా ఈ గ్రంథాన్ని ఇక్కడ మొదటిసారిగా ప్రచురిస్తున్నారని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

పాశ్చాత్య దేశాల పుస్తకాల మార్కెట్లలో శాస్త్రీయ విజ్ఞాన గ్రంథాలు, బూతు చిత్రాలు అధికంగా కనిపించినా, రష్యన్ పుస్తక దుకాణాలలో దాంపత్య జీవిత గ్రంథాలు కూడా కనిపించవు.

ప్రాంతీయమైన భావాలు తగవు

గవర్నరు విజ్ఞప్తి: విజయవాడ గుజరాతీ విద్యాలయ భవనానికి పారంభోత్సవం

విజయవాడ, జనవరి 11 : భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ మొదట తాము భారతీయులమని, తరువాత మాత్రమే తాము ఫలానా ప్రాంతంవారని, ఫలానా భాషవారని లేక ఫలానా మతం వారని భావించినప్పుడే దేశ సమైక్యత, సమున్నతత సాధించబడగలదని గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయి నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ప్రతి పౌరుడు తనలో అలాంటి భావాలు పెంపొందించుకున్నప్పుడే దేశంలో ప్రాంతీయ భాష, మత విషయక తగాదాలు, విద్వేషాలు సమసి పోగలవని ఆయన తమ అశాభావాన్ని వెల్లడి చేశారు.

భారతీయులందరిలో భారతీయత నిండుగా ప్రతిబింబించాలని, భారతీయతకు శీలం ప్రాణం వంటిదని అన్నారు. అందువల్ల ప్రతి పౌరుడు సత్శీలాన్ని అలవర్చుకుంటే తప్ప దేశం మొత్తం నైతికంగా పైకి రాదన్నారు.

మనం ఎన్ని ఎన్నుకున్నా శ్రీ బ్రహ్మానంద రెడ్డిని కాని, శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కాని, లేక శ్రీమతి ఇందిరాగాంధిని కాని, ఎవరిని ఎన్నుకున్న వారంతా మనలోని వారే కాబట్టి మనలోని లోపాలే వారిలో ఉంటాయి. వారి లోని లోపాలు మనలోని భాగమే అన్నారు. కాబట్టి మనకు మంచి ప్రభుత్వం కావాలంటే మనమంతా మంచివారం కావాలన్నారు. మనమంతా మంచి వారమైనప్పుడే మనం మంచివారిని ఎన్నుకుంటాం. మనం మంచి వారిని ఎన్నుకొంటేనే పనికు మంచి ప్రభుత్వం లభిస్తుంది అన్నారు.

దానం అనేది ఎప్పుడూ గుప్తంగా ఉండాలని దాన్ని ప్రకటించకోవటం కాని ప్రచారం చేసుకోవటంగాని తగదు అని సలహా ఇచ్చారు. ధనం ఒక చోట నే కూర్చుంటే అది మురికి పోయి నష్టం కలుగుతుందని, అలాకాక అది పద్దతి గా అవుతున్నప్పుడు దాన రూపములో ప్రవహిస్తున్నప్పుడు అది ఇతర ధనాన్ని నవకూర్చి పెట్టుతుందన్నారు. అందువల్ల ధనవంతులందరు ఉదారంగా దానం చేయాలి అని విజ్ఞప్తి చేశారు.

ఎక్కడ నుండో దూరంనుండి వచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న గుజరాతీలు ఇక్కడి వారితో కలసిమెలసి, ఇక్కడి ప్రజలతో సహకరిస్తూ నివసిస్తున్నారని ఇటీవల ఆంధ్రదేశంలో జరిగిన తుఫాను ప్రమాదాలప్పుడు వారికి సహాయం గుజరాతీవారు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని ఉద్బోధించారు.

శ్రీ తిలాంప్రజేలాల్ ధర్మ సంస్థ నిర్వహిస్తున్న గుజరాతీ విద్యాలయ భవనానికి, గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయి ఈ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

గుజరాతీ మండలి అధ్యక్షులు శ్రీ మెజిజిల్‌రాపా స్వాగతోపన్యాసం సమర్పించారు. కార్యదర్శి శ్రీ ఎ. ఎమ్. షా పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. డి. షా గవర్నరును పరిచయం చేశారు. శ్రీ జె. లాల్ మెహతా సంస్థ కార్యదర్శి శ్రీ పి. సంఘవిని పరిచయం చేసి దాత శ్రీ ప్రేమ్‌లాల్ పి. సంఘవిని ప్రశంసించారు. శ్రీ దీక్ భాయ్‌దేశాయ్, శ్రీ జె. లాల్ మెహతాలను పరిచయం చేసి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ జె. లాల్ ఎ. మెహతా గవర్నరుకు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ జె. లాల్ ఎ. మెహతా ప్రసంగించిన తరువాత సభాధ్యక్షులు శ్రీ మనుభాయ్ పి. సంఘవి ప్రసంగించారు. శ్రీ వి. ఎస్. గాంధి వందన సమర్పణ చేశారు.

కొత్త కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కృషి

అన్ని పార్టీలతో పొత్తుకు ఎస్. ఎస్. పి. జాతీయ మహాసభ తీర్మానం

సోనీపూర్, జనవరి 11:

కేంద్రంలో అధికారంలోవున్న కొత్తకాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే కృషిలో ఏ పార్టీతోనైనా కలిసి వ్యవహరించేందుకు ఎస్. ఎస్. పి కి అధికారమిస్తూ నిన్న పార్టీ జాతీయ మహాసభలో తీర్మానం ఆమోదించారు.

అఖిల భారత సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ మహాసభలు నిన్న రాత్రి ఇక్కడ ముగిసినవి.

ఈ మహాసభ నిన్న రాత్రి ఆమోదించిన రాజకీయ తీర్మానంలో రాష్ట్రాలలోకూడా తమ పార్టీ కొత్త కాంగ్రెస్ మిత్రపక్ష పార్టీలతో పొత్తుకుదుర్చుకునేందుకు అధికార మిచ్చింది.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్తాకు తమ మద్దతును పార్టీ కొనసాగించవచ్చునని పేర్కొన్నది. అయితే నిర్ణీతకాలంలో ఒక కార్యక్రమం అమలుకు హామీ ఇచ్చే సంయుక్త విధాయక్ దళకోసం పార్టీ కృషి చేయాలని సూచించింది.

బీహార్‌లో తన స్వంత ప్రభుత్వం ఏర్పాటుకు పార్టీ చొరవ తీసుకోవలసిందని, ఈ సందర్భంలో ఏ పార్టీ మద్దతులనైనా కోరే స్వేచ్ఛ పార్టీకి కలదని తెలిపింది. అయితే ఈ విషయంలో జాతీయ కార్యవర్గం నిర్ణయానికు మాత్రం లోబడి వుండాలని పేర్కొన్నది.

సోషలిస్టు శక్తులను సంఘటిత పరచేందుకు కృషి చేయవలసి పార్టీకి అధికారమిస్తూ ఇందుకు మొదటి చర్యగా పి. ఎస్. పి, ఎస్. ఎస్. పి. ల విలీనం విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది.

తీర్మానానికి 150 సవరణలు ప్రతిపాదింపబడినవి. అయితే 60 సవరణలు మాత్రం చర్చించబడినవి.

ఇటీవల పార్టీ చరిత్రలో ఎన్నడూ జరగనంతటి తీవ్రమైన సమావేశంలో తీవ్ర గందరగోళం చెలరేగింది.

వివాదాస్పదం కాని సవరణల పట్ల అంత ఆసక్తి ప్రదర్శించబడలేదు. కాని, యు. పి. బీహార్‌లలో విషయాలపై సవరణలు గందరగోళాన్ని రేకెత్తించినవి.

కాంగ్రెస్‌లో ఏ పక్షాన్ని బలపరచాలి అన్న సమస్య వచ్చినప్పుడు తీవ్రాభిప్రాయాలతో చర్చ తీవ్రంగా సాగింది. ఇది పరస్పర నిందా లోపణులకు దారితీసింది.

ఒక దశలో పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. బోష్ ప్రతినిధులనుద్దేశించి చేసిన ప్రసంగంలో ఇండికేట్ - సిండికేట్ సమస్యపై వివాదాన్ని గురించి ప్రస్తావించి, కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభించగలదన్న ఆశతో తాను శ్రీమతి గాంధిని బలపరుస్తున్నట్టు ఆలోచనలు వర్షించినవన్నారు.

ప్రతినిధులు తమ విధానాన్ని స్పష్టంగా నిర్ణయించుకోవాలని, ఇండికేట్ లేక సిండికేట్‌పై నిష్పక్షపాతమైన చర్చలకులోను కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితిపై ఒక సవరణను లవోదిస్తూ, దవుర్జన్య చర్యలు అపబడకపోతే పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘానికు ఎస్. ఎస్. పి. తన మద్దతు ఉపసంహరించుకొనగలదని తెలిపింది.

ఫిలింపరిశ్రమకు పూర్తి సహకారం

మంత్రి శ్రీ జలగం హామీ

విజయవాడ, జనవరి 11: సినిమా పరిశ్రమ అభివృద్ధికి సినిమాటోగ్రఫీ చట్ట నిబంధనలు ఏ మాత్రం ఆటంకం కలుగకుండా నడలింపబడటమో రద్దు చేయటమో జరుగుతుందని ఫిలించెంబరు సభ్యులకు ఆంధ్రప్రదేశ్ హోంశాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ స్పష్టం చేశారు.

సినీ పరిశ్రమ అభివృద్ధి అయితే స్థానిక సంస్థల ఆదాయం కూడా పెరుగుతుందని అందువల్ల యీ పరిశ్రమ అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపుతుందని ఆయన హామీ యిచ్చారు. లైసెన్సులు మొదలైనవి సంజూరు చేయటంలో ఏవైనా క్లిష్ట పరిస్థితులుంటేతప్ప కొన్ని నిబంధనలు కొంత అడ్డం వచ్చినా వాటిని పట్టించుకోకుండా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమెంటు హోలుకుమీద లైసెన్సు నిలకరించబడదు అని స్పష్టం చేశారు. లైసెన్సుమూడు సంవత్సరాల వరకు పొడిగించటం జరుగుతుందని ఎలెక్ట్రికల్ లైసెన్సు ఫైర్‌సర్వీసు లైసెన్సు రద్దు చేయబడుతుయని విశదం చేశారు.

రోడ్డుకు సినిమాహాలుకు వుండవలసినదూరం విషయంలో కేవలం రోడ్డు మీదనే బుకింగ్ ఆఫీసుపెట్టి, పార్కింగుకు అవకాశంలేక పోవటంవల్ల ట్రాఫిక్‌కు చాలా ఆటంకంగా వుందని అందువల్ల 200 మీటర్లు వుండాలనే నిబంధన సమంజసమే అని తమ అభిప్రాయాన్ని ప్రకటించారు. ఎయిర్‌కండిషన్డ్ హాళ్లకు పన్ను రద్దు చేయాలనే ప్రతిపాదన అనేక శాఖలకు చెందినదని అయినా పరిశీలించడం జరుగుతుందన్నారు.

పూర్తిగా శాశ్వతం కాని సెమిపర్మినెంటు సినిమాహాళ్లను పర్మినెంటు హాళ్లుగా ప్రకటించటం కూడా జరుగుతుందని శ్రీ వెంగళరావు తెలియచేశారు.

ఈ సమావేశానికి సినిమా ఛేంబర్ అధ్యక్షులు శ్రీ జి. కామరాజు అధ్యక్షత వహించారు. శ్రీ ఆనందమోహన్ స్వాగతోపన్యాసం సమర్పించి వందన సమర్పణ చేశారు. శ్రీయుతులు కామరాజు, కాట్రగడ్డ నరసయ్య గారలు విడివిడిగా మెమొరాండములు సమర్పించారు.

రష్యన్ వ్యోమగామి మృతి

మాస్కో, జనవరి 11 : సోవియట్ వ్యోమగామి వాలెర్ బ్యాయేవ్ ఉదరవ్యాధికి గురి అయి నిన్న ఇక్కడ మరణించారు. ఆయన 1965 లో హాక్కుహోడ్ - 2 వ్యోమనౌకతో భూ పరిభ్రమణం చేశారు.

చండీఘర్ భవితవ్యంపై కేంద్రం తుదినిర్ణయం తిరిగివాయిదా

న్యూఢిల్లీ, జనవరి 11:

చండీఘర్ భవితవ్యంపై కేంద్రం తుదినిర్ణయం ఈ వారంలో ప్రకటిస్తారని ఇదిలో పేర్కొంటారు. కాని అది ప్రస్తుతానికి వాయిదాపడినట్టు తెలుస్తున్నది.

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ మహారాష్ట్రములో నాలుగు రోజుల పర్యటనకు వెళ్లారు. ప్రధానికూడా యు.పి. లో పర్యటనకు వెడుతున్నారు.

వీరు ఈ పర్యటనలనుంచి తిరిగి వచ్చిన తర్వాతకాని కేంద్ర మంత్రివర్గస్థాయిలో చండీఘర్ సమస్యపై తుది నిర్ణయం జరుగదని తెలుస్తున్నది.

పంజాబ్ ముఖ్యమంత్రికి ప్రధాని సూచన

చండీఘర్‌పై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయంచేయలేదు. త్వరలోచేస్తుంది.

పంజాబ్‌లోని కొన్నిదురాశేపూరిత శక్తులు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని పంజాబ్ ప్రభుత్వం గట్టిగా ఎదుర్కొనవలసిన సమయం ఆసన్నమైందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పంజాబ్ ముఖ్యమంత్రికి నిన్నచెప్పినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

చండీఘర్ సమస్యపై పంజాబ్‌లోని కొన్ని వర్గాలు చేస్తున్న తీవ్రమైన బెదరింపులను కేంద్రం వ్యతిరేకిస్తున్నదని, హర్యానా ప్రజలకు హామీ ఇవ్వడానికే శ్రీ గుర్నాంసింగ్‌తో నిన్న ప్రధాని జరిపిన సమావేశంలో హర్యానా ముఖ్యమంత్రికూడా ఉండేలాచేయడంజరిగింది.

పంజాబ్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా తయారైనందున, భయముముఖ్యమంత్రులను ప్రధాని కలుసుకొనడానికి పిలవడం జరిగిందనిఅభిజ్ఞవర్గాలవారు చెప్పారు. చండీఘర్ భవిష్యం పట్ల తత్ ఆలోచనను కేంద్రప్రభుత్వం వారికి నిన్న వెల్లడించలేదు. చండీఘర్ విషయంలో ఉభ

మీకు కావలసిన

క్లాత్ పాల్లర్లు
క్లాత్ పెల్లర్లు
పింక్ మరియు
కాంబ్రిగ్రేటర్లు
కాటన్ క్లైండర్లు
కాటన్ రోప్టర్లు
సేమియా పిపన్స్
పుట్టీలు, కిట్టులు,
ఫెర్పరేటెడ్ షీట్లు,
ఇండియన్ పంచదార
మిల్లుల కొరకు క్లాత్ బెల్టులు
క్లాత్ మిల్ ఎక్విప్‌మెంట్
సిమెంటు & పోర్ట్ మరియు
ఇతర మిల్లు స్టోర్స్
ఉపకరణములకు
మాతో సంప్రదించండి.

NAVINCHANDRA & Co.
18, Linghi Chetty Street.
Madras—1.
ఫోన్: 24595 తంతి: 'Shethco'

ది గుంటూరు వహాకార భూమి తనఖా బ్యాంకు లి., గుంటూరు

పెండరు నోటీసు

గుంటూరు వహాకారభూమి తనఖా బ్యాంకు గుంటూరుకు ఈ దిగువ పేర్కొనిన కరులు చేయుటకుగాను సీలుచేయబడిన టెండర్లు 27—1—70 వం: మధ్యాహ్నం 2 గంటల వరకు అందుకోబడి, అదే రోజు సాయంకాలము 4 గంటలకు పోటీదారుల సమక్షములో తెరువబడును.

పెండరు షరతులు:—వివరముల వివరములు బ్యాంకు పని చేయు కాలములో తెలుసుకొనగలరు.

1. బ్యాంకునకు ప్రస్తుతమున్న పెంకు గల భగము పని పోలుగా దాన కట్టుట. ఎస్టిమేటు మొత్తం రు. 27000/- కట్టవలసిన ధరావత్తు రు. 540/- పని పూర్తి చేయవలసిన గడువు 5 మాసములు

గింజుపల్లి బాబయ్య,
ప్రెసిడెంటు.

ట్రయినింగు

ఫ్యాక్టరీకూలీలు, టెలిఫోన్ ఆపరేటర్లు ఉద్యోగములకు శిక్షణ యివబడును. వివరములకు వ్రాయండి: N.T.T. College Recog. Suryaraopet, Vijayawada-2.

కావలెను

మా పిల్కు, పూలు, తివాసీలు, బెడ్‌షీట్లు, కిల్కు వస్త్రాలకు ఆర్డర్లు పొందుటకై కమీషను పద్ధతిన ఏజెంట్లు కావలెను. వివరములకు వ్రాయండి Valarmathi Indus trials, Bhavani (via Erode

ఉద్యోగములు

వెలకు రు. 650 జీతము లేక మంచి కమీషన్ పద్ధతిమీద ఉర్దు పిల్కు బీరెలు, టెరిలిన్, మాటింగులు, నైలాన్ సాక్సు, క్లైన్, స్టైయిన్‌లెస్‌స్టీల్ పాత్రలకు ఆర్డర్లు పొందుటకు సేల్స్‌మన్‌కావలెను. ఉచిత షరతులకు, కాంటాక్టుకు వ్రాయగోరదమైనది.

JAPAN AGENCIES (APM-5)
P. Box 1194, DELHI—6.

ఆంధ్రప్రాంతం నాయకులకుట్రలు

తెలంగాణా పరిస్థితికి కారణమని ప్రాంతీయ మహాసభ తీర్మానంలో ఆరోపణ

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 11

ఆంధ్రప్రాంతం నాయకుల రాజకీయ ఆర్థిక పెత్తనం ఫలితంగానే తెలంగాణా నేటి పరిస్థితికి లోనైనదని తెలంగాణా మహాసభ మురాయిదా తీర్మానంలో పేర్కొనబడింది

కాలువద్వారా వ్యవసాయ భూములకు నీరు అందించడం, తర్వాత రైతులకు అత్యంత ఉచితంగా కరెంటు విద్యుత్తు, ద్వారా నీటిని సేద్యానికి అందించడం, రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్ర-తెలంగాణాలో విధించి ఇవ్వబడిన ప్రమాణ నిష్పత్తి 14.1, మరియు తెలంగాణ ప్రజలు తెల్లంచే పన్నులోని తెలంగాణాలో అధిక భాగము విద్యుత్తు ఉత్పత్తి అయినా ప్రభుత్వం ఉదారంగా ఆంధ్ర ప్రాంత గ్రామాలకు యిచ్చేస్తూ విద్యుత్తును ఇచ్చి తెలంగాణా రైతుల అవసరాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.

రసాయన ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, పశు వైద్య సౌకర్యాలు పాడి పరిశ్రమ అభివృద్ధి, వ్యవసాయరంగానికి సంబంధించిన ఇతర అంశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా పట్ల వివక్షత చూపింది. తెలంగాణా రైతులకు ఏమి జరిగినా సరే, ఆంధ్ర ప్రాంతం రైతాంగం పూర్తి సహకారం ఇవ్వాలన్న లక్ష్యంతోనే రాష్ట్రప్రభుత్వం వ్యవహరించింది.

పోలీసు లేని ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ నిర్వహణలో ఉన్న పరిశ్రమలలోని ఉద్యోగాలు గడచిన 13 సంవత్సరాలలో ఆంధ్రులతో నిండి పోయబడినవి. తెలంగాణా వారి ప్రయోజనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయబడినవి.

ఉభయ ప్రాంతాల సర్వీసులను విలీనీకరణ, ప్రవేశాన్ని ఇవ్వడంలో తెలంగాణా సిబ్బందిని నిర్దాక్షిణ్యంగా కావాలని అణగద్రొక్కారు.

తెలంగాణా ప్రాంత ఉద్యోగులకు చరిత్రలో కనినిని ఎరుగనంతగా అన్యాయాలు, అవమానాలు జరిగాయి. కేంద్రప్రభుత్వ సెచాలాశాఖ, హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలనుకూడా లెక్క చేయకుండా తెలంగాణా పర్యవు ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను ప్రభుత్వం శాశ్వతం చేసింది. ఆంధ్ర జూనియర్ ఉద్యోగుల క్రింద తెలంగాణా సీనియర్ ఉద్యోగులు పనిచేయవలసి వచ్చింది. అన్ని శాఖలలోను ప్రభుత్వోద్యోగుల విషయంలో తెలంగాణా ప్రాంత సిబ్బందిని బలవంతపరచ ప్రయత్నించారు.

డాక్టర్లు, జడ్జీలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, పాఠశాలల, కళాశాలల అధ్యాపకులు వివరకు నాల్గవ తరగతి ఉద్యోగులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది.

మల్టీ నిబంధనలు ఉన్నప్పటికీ గత 13 సంవత్సరాలలో తెలంగాణా పోస్టులలో పెద్ద యెత్తున ఆంధ్రప్రాంతాలవారు రిక్రూట్ చేయబడినారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దుస్థితి ఇప్పుడు మల్టీ నిబంధనలు చెల్లవు.

తెలంగాణా ఉద్యోగులను ఆంధ్ర ప్రాంతం వారు కాజేయడానికి పూర్వము గల వారు మాత్రము అడ్డుకూడా లేదు. ప్రతి విభాగ కళాశాలలు, ఇతర విద్యా సంస్థలనుండి వేలకొలది తెలంగాణా వ్యక్తులు బయటకు వస్తున్నారు. వీరు ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగవలసి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ఇదే విధంగా కనసాగితే వారు జీవనోపాధికై ఇతర ప్రాంతాలకు వలస పోవలసిన పరిస్థితి దాపురించగలదు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అని చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయకమిటీ కన్నీళ్లు తుడుచుగా మనకు ఉన్నది.

ఇట్టి కమిటీకు ఎంత నమర్థమైనవో ప్రజలు ప్రతి దినము రక్షించలేవో చెప్పడానికన్న సజీవ దృష్టాంతరము అవసరం లేదు.

ప్రాంతీయ సంఘం గత 13 సంవత్సరాల చరిత్రను ఒకసారి పరీక్షిస్తే అది ఎంత సదుద్దేశంతో పని చేయదలచినా విఫలమై పడినదో స్పష్టమవుతుంది. ప్రాంతీయ సంఘాన్ని ఆంధ్ర ప్రాంతంవారు తెలంగాణా ప్రాంతాన్ని ఆర్థిక దోపిడి చేయడానికి ముసుగుగా ఉపయోగించుకున్నారు. బయటివారికి తెలంగాణా ప్రాంత ప్రజల హక్కులను, ప్రయోజనాలను ప్రాంతీయ సంఘం రక్షించేదిగా కనిపిస్తోంది. కాని ఇది బయటకు కనిపించే విధంగదంతాల వలె తెలంగాణా వారికి ఉపయోగపడుట లేదు.

ఈ సంఘం ఎవరో కొందరికి మానసిక సంతృప్తి ఇవ్వవచ్చు కాని వ్యవస్థ రూపంలో, పరిపాలన విషయంలో పట్టబద్ధంగా, రాజకీయంగా తెలంగాణా ప్రజల ప్రయోజనాలు సంరక్షించలేని అసమర్థమైన సంస్థ ఇంత కన్నా మంచికటి లేదు.

కోట్లు కలదీ తెలంగాణావారు ఆంధ్ర ప్రాంతానికి తరలించబడినా ఈ సంస్థ ఏమీ చేయలేకపోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జరిగే కుట్రలు కుతంత్రాలు ప్రాంతీయ సంఘం కనీసంగానైనా తెలుసుకోగలగలేదు కూడా.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థను ఒక తడవ పరిశీలిస్తే తెలంగాణా ప్రాంతీయ సంఘం రాజకీయ అసమర్థత, నపుంసకత్వం బహిర్గతమై వెల్లడి అవుతుంది. ఆంధ్ర, తెలంగాణా రాజకీయ ప్రయోజనాలు విరిగ్నపై నవి. తెలంగాణా శాసన సభ్యులు మూడింట ఒకవంతు అయితే ఆంధ్ర శాసన సభ్యుల సంఖ్యబలము సుమారు రెండువంతులు. రాజకీయ వాయుకత్వంతో సుమారైన సంఖ్యా బలమువల్ల వారిదే పైచేయిగా వుంటుంది. అధికారం తమ చేతుల్లో వున్నందున తమకు గల మెజారిటీల్లో అధికారి ప్రయోజనం దృష్ట్యా పాలించే రాజనీతితో తెలంగాణా రాజకీయ నాయకత్వాన్ని ఆంధ్ర పాలకులు క్రమంగా దెబ్బతీస్తారు.

తెలంగాణావారిలో ఒకరికొకరు పొంతన పరిపారు. తెలంగాణ శ్రేణి నాయకులు డబ్బుతో కొని పేసి ఆత్మగౌరవము తాకట్టు పెట్టి తమ పని చేసి ఆంధ్ర రాజకీయ నాయకత్వం తెలంగాణా రాజకీయ నాయకులను తయారుచేసింది. వాస్తవంలో గత 13 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలు జీవిస్తున్నది. ఆంధ్ర రాజకీయ నాయకుల కుట్రలు కుతంత్రాలు తెలంగాణా ప్రాంత ఆర్థిక ప్రయోజనాలు తెస్తున్నాయి. సేద్యానికి నీటి, విద్యుత్తుపై కన్నుండంలో, పరిశ్రమల అభివృద్ధిలోను, ప్రభుత్వోద్యోగాలలోకి యువకులను రిక్రూట్ చేసుకోవడంలోను తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను నిర్లక్ష్యం చేశారు.

ఉభయ ప్రాంతాల ఆర్థిక ప్రయోజనాల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజకీయ పరిపాలన రీత్యా ఆంధ్ర ప్రాంత ప్రయోజనాలను కాపాడింది.

తెలంగాణాను ఆంధ్ర పాలకులు నిరంతరం మోసగిస్తూనే వున్నారు. దోపిడీ ప్రారంభించారు. క్రమంగా ఉద్యోగ సిబ్బందిలోనూ అధిపత్యం సంపాదించారు.

తమ స్వార్థ ప్రయోజనాలు పూర్తి చేసుకోవడానికి ఆంధ్ర రాజకీయ నాయకులు ఒక ఆయుధంగా కుట్రలు ఒక్కటే పుట్టకొచ్చిన తెలంగాణా రాజకీయ నాయకత్వాన్ని సృష్టించారు. ఈనా నాయకత్వం ఆంధ్ర ప్రయోజనాల నిమిత్తం తెలంగాణా భవిష్యత్తును తాకట్టుపెట్టడానికి సిద్ధమైంది.

జామా రబ్
శక్తివంతమైనది • ధర తక్కువైనది
బాధ నివారిణి
60 సంవత్సరములు పైగా
ఆకలిచే ఉపమా గింద బడినది
జామా-అయిల్-రబ్-ఇన్-హోల్ తలనొప్పి, జలుబు బాధ వగైరాలకు
అమృతో పో. బాక్స్ 518, బొంబాయి-3
పో. బాక్స్ 16460, చెన్నయి-16

1970 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద మీ పుట్టిన పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మీకు మీకు రాబోవు సంవత్సరం నెలల్లో జరుగు ముఖ్య సంఘటనలు మీరు వ్యాపారంలో లాభ నష్టాలు, గృహ, నెలలో ప్రమోషన్ & ఇంక్రిమెంటు, పిల్లల జననం, వివాహం, ఆరోగ్యం మరియు పెద్ద నష్టాలకు శాంతిమేరకొను విధానములు రు. 1—25 లకే ఇంపెడము. పోస్టేజీఅదనం. ఒకటిపైచూచినవత్సర చెందగలరు.

P.T. DEVDUTT SHASTRY
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86 JULLUNDUR CITY.

తాడిపత్రి మునిసిపాలిటీ

1965 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము సవరించి ప్రకటన :— 1965వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టమందలి సెక్షను 81 మరియు సెక్షను 85 (4) సెక్షన్లు సవరించి ఈ క్రింద సవరణ పరిచిన రేట్లతో తాడిపత్రి మునిసిపాలిటీ పరిధిలో యున్న నేలలకు వ్యవసాయమునకు కుపయోగపడు భూములపై 1—4—1970 నుండి సంవత్సరములకు అస్సెస్సు పరిధిలకు తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ వారు 5—1—70వ తేదినాటి 236వ తీర్మానములో నిర్ణయించినారు.

1. సాధారణ పన్నులు :— గృహపన్నులు వారికి చెల్లించు ల్యాండు సెస్సు (భూమిశిస్తు) పైన సంవత్సరమునకు 10 వ శాతము.
2. వీధిపన్నులకు పన్ను — భూమిశిస్తు పైన సంవత్సరమునకు 2½ శాతము.
3. విద్యాపన్ను :— ఆస్తిపన్ను పైన సంవత్సరమునకు 20 శాతము.

ఈ ప్రకటన ప్రచురణ తేదినుండి ఒక నెలరోజుల లోపల ఏవియన్నా అభ్యంతరములు, సూచనలు లేక సలహాలు తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ వారు యోచించదలచియుండు విధానములు తెలియజేయుదమైనది. అక్షేపణలు, సూచనలు లేక సలహాలు తాడిపత్రి మునిసిపల్ సెక్రటరీ గారికి పైన నిర్ణయించిన కాలము లోపల పంపవలెనని కోరడమైనది.

తాడిపత్రి 7—1—70 } జి. ఎ. విల్సన్, మునిసిపల్ సెక్రటరి.

మీ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షా వాచా రోడ్, బొంబాయి-1.
మద్రాసు/పినాంగ్/సింగపూరు
ఓ.జి.ఎస్. స్టేట్ ఆఫ్ మద్రాస్
నాగపట్నం రేవు నుండి అనుకూల వాతావరణము వలన పై నౌక మద్రాస్‌నుండి సరాసరి పినాంగుకు 13—1—70 తేదీ బయలుదేరివెళ్లును.
మద్రాస్ మరియు నాగపట్నం ప్రయాణీకులు మద్రాస్ నౌకాశ్రయంలో 13—1—70 తేదీ నౌక యెక్కవలెను. అంకు డెక్ ప్రయాణీకులు ఉ॥ 8 గంటలనుండి నౌక యెక్కుదురు. సెలూన్ ప్రయాణీకులు ఉ॥ 10—30 మరియు 11—30 గంటల మధ్య నౌకలో ఎక్కవలెను. ఆదివ మ॥ 12 గంటలకు పై నౌక వైద్య పరీక్షకు పోకరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు ఆలస్యముగా వచ్చినవారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతి పొందకపోవచ్చును.
పై నౌక మద్రాసునుండి 13-1-70 తేదీ సా॥ 4-00 గంటలకు సరాసరి పినాంగుకు బయలుదేరును.
ఏజంట్లు:
జి.పి.వి. షేక్ మహమ్మద్ బ్రదర్స్ & కో.
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:25756 (5 Lines) | తంతి: 'SHIPINDIA'
వండగశాల్, నాగపట్నము
ఫోన్ : 272 తంతి:'SHIPINDIA'

ప్రస్తుత పరిస్థితులల్లో గాంధీజీ ఆదర్శాల ప్రాముఖ్యం

కొలంబో సభలో రాష్ట్రపతి గిరి వివరణ

కొలంబో, జనవరి 11:

అభివృద్ధిచెందిన దేశాలలో జనాభా పెరుగుదలవల్ల మానవజాతికి ఏర్పడే ప్రమాదాన్ని గురించి భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడి హెచ్చరించారు.

సమస్యలు [illegible] లేనివారితో సామ్యాన్నన్నింటిని ప్రదర్శించిన మహనీయుడు కలిసి పంచుకోవడం అలవర్చిన గాంధీజీ మన దేశాన్ని శ్రీ గిరి ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చారు.

ఇక్కడ రాబర్టస్ మైదానం పక్క ఏర్పాటైన గాంధి శతజయంత్యుత్సవ సభలో శ్రీ గిరి ప్రసంగిస్తూ కొన్ని దేశాల పరిస్థితి ప్రపంచ సంపదలో అధిక భాగంపై ఆధిపత్యం కలిగి ఉండి అర్థాకలితో అలమటించే జనాభాతో మిగతా విస్తృత ఖండాలు నిండి ఉండే పరిస్థితి నేడు ఏర్పడి ఉన్నదని అన్నారు. ఈ దారిద్ర్య సమస్యకు పరిష్కారని పరిష్కారం సాధించబడితే [illegible] ఇది ప్రమాదకరంగా పరిణమించాలని అయిన అన్నారు.

సంపద కలవారు, సంపదపై ఆధిపత్యం కలవారు, సంపద లేనివారి ప్రయోజనం కోసం ట్రస్టీలుగా వ్యవహరించాలని, ఇది ఈ సమస్యకు పరిష్కారమార్గం కాగలదని గాంధీజీ బోధించారని ఆయన చెప్పారు.

కొన్నాళ్లక్రితం రాష్ట్రపతి నివాస భవనపు హాలులో 5 వేల మందికి పైగా ప్రజలు ఈ సభకు హాజరైనారు.

గాంధీజీ రాజనీతిజ్ఞుడు, రాజకీయవేత్త, సంఘ సంస్కర్త, రచయిత, ఉపాధ్యాయుడు, మానవతావాది, సత్య మానవ సమానత్వపు ప్రబోధించే వ్యక్తి, మనస్తత్వవేత్త, మనిషి, ప్రముఖుడు అని రాష్ట్రపతి గిరి ఈ సభలో ప్రస్తుతించారు.

మనోత్మా గాంధి మానవ సమాజ పోకడ ద్వేషం, స్వార్థం, లోభం, దురాశలను భావం నుంచి విముక్తం కలిగించేదిగా ఉన్నదని అన్నారు.

"గాంధీజీ ఒక వ్యక్తి కాదు. ఆయన మహా సంస్థ. మొత్తం భారత ప్రజానీకం అన్నదే అనే పలుచడంలో మాత్రమేకాక, ప్రపంచ వ్యాప్తంగా శాంతికాముకులు మనుష్యులై చెరగని ముద్ర వేసుకునే ఆదర్శాలనుకూడా ఆయన ప్రబోధించారు" అని శ్రీ గిరి అన్నారు.

"నేడు మానవసంఘర్షణ యుగంలో చయ నిస్సహాయము. అన్ని విభేదాలను సామరస్య పూర్వకమైన చరల వాతావరణంలో కాక దవుర్జన్య లక్ష్యంతో పరిష్కరించుకోవాలనే దోరణి నేడు ప్రబలి ఉన్నది. ఇది గాంధిజీ సిద్ధాంతాలకు విరుద్ధం" అని శ్రీ గిరి అన్నారు.

రానున్న తరాలు ఈ భూమిపై ఇంతటి మహోన్నత వ్యక్తి జన్మించాడా ? అని నమ్మశక్యంకాని ఆశ్చర్యంబుధిలో వారిని ముంచగల వ్యక్తి గాంధిజీ! అని ప్రొఫెసర్ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ గాంధిజీని గురించిపేర్కొన్న వాక్యాలను ప్రస్తావిస్తూ శ్రీ గిరి తమ ప్రసంగం కొనసాగించారు.

పెరెడ్ అధ్యక్షుడు, గాంధిజీ శతజయంతోత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. రత్నాయకె మాట్లాడుతూ గాంధిజీ ప్రబోధించిన ఆదర్శాలు శాశ్వతత్వాన్ని విలువలను కలిగినవని అన్నారు. ఆయన ప్రయోగించిన అహింసా యుధం మానవాళి చరిత్రకు ఎంతో విలువైనదని అన్నారు.

పార్లమెంటులో ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి సిరిమావో బండారునాయకె, ప్రధాన న్యాయమూర్తి శ్రీ సెర్నాండో, దవుత్య ప్రతినిధులు మున్నగువారు ఈ సభకు హాజరై నవారిలో ఉన్నారు.

ప్రధాన మంత్రి ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మ

డాక్టర్ చెన్నారెడ్డి ఆరోపణ

హైదరాబాదు, జనవరి 11: తెలంగాణా సమస్య పరిష్కారంలో కేంద్రం జాప్యం చేస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేతిలో కీలుబొమ్మగా మారిందని డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా ప్రజాసమితి మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ ఆరోపించారు.

ఫిబ్రవరి 20 లోగా తెలంగాణా సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రత్యేక రాష్ట్రంకోసం తెలంగాణా అంత తీవ్రమైన, తుది పోరాటం అందోళన ప్రారంభం కాగలదని శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తెలంగాణా ప్రజలలో 95 శాతం మంది ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోర్కెను వ్యక్తి రేకులంటూ ఆర్థం పట్టలేనివాటాలు చెప్పడానికి బదులు తెలంగాణా సమస్యపై అభిప్రాయ సేకరణను అంగీకరించవలసిందిగా ముఖ్యమంత్రికి ఆయన సహచరులకు శ్రీ చెన్నారెడ్డి సవాలు చేశారు.

జనాభ్య సేకరణ ఫలితానికి ప్రజాసమితి, తెలంగాణా ప్రజలు కట్టుబడి వుండగలరని ఆయన హామీ ఇచ్చారు.

వ్యక్తి ఆరాధన కోసం తాను తాపత్రయపడుతున్నట్లు తెలంగాణా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ చేసిన విమర్శను గురించి శ్రీ చెన్నారెడ్డి అన్యాయదేశంగా ప్రస్తావిస్తూ వ్యక్తి ఆరాధన పట్ల తనకు ఎలాంటి ఆసక్తి లేదని, రాజకీయాలలో పునఃప్రవేశించాలన్నకోరిక కూడా లేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అనే లక్ష్యాన్ని సాధించడమే తన ముఖ్య వ్యాపకమన్నారు. ఇది సాధించిన తర్వాత తాను రాజకీయాల గురించి కూడా ఆలోచించనన్నారు.

తెలంగాణా ప్రజలు ఆంధ్రప్రాంతంలోని సోదరులకు వ్యతిరేకులుకారు. ఆంధ్ర రాజకీయ, పరిపాలన సంబంధమైన పెత్తనం నుంచి విముక్తి కావాలని మాత్రమే తెలంగాణా ప్రజలు కోరుకున్నారు.

తెలంగాణా ప్రజలు తమ గడ్డపైనే రెండవ శ్రేణి పౌరులుగా జీవించవలసివచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోని అన్ని ఇతర ప్రాంతాల వారివలె నే ఆంధ్ర ప్రాంతంవారు కూడా తెలంగాణాలో నివసించవచ్చును.

తెలంగాణా సమస్యను పరిష్కరించడంలో కేంద్రం జాప్యం చేస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేతిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కీలుబొమ్మగా మారింది. తెలంగాణా సమస్యను పరిష్కరించడంలో కేంద్రం నిదానించే ప్రజాస్వామ్య సిద్ధాంతానికి తీరనిమచ్చ చేసినట్లే కాగలదు.

దీన్ని బట్టి రాష్ట్రం ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని విదిత మవుతున్నది.

డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత ప్రసంగం తరువాత తెలంగాణా ఉద్యమంలో అమరులు బాసిన వారికి శ్రద్ధాంజలిఘటిస్తూ మహాసభవారు తీర్మానం ఆమోదించారు.

ఆ తర్వాత తెలంగాణా ఎందుకు అన్న తీర్మానాన్ని శ్రీ రామిరెడ్డి (మహబూబ్‌నగర్ ప్రజా సమితి అధ్యక్షుడు) ప్రతిపాదించగా మహాసభవారు ఆమోదించారు.

తొలుత సమితి నియమావళిని విషయ, నిర్ణయ సంఘం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని శ్రీ పి. నరసింగరావు ప్రతిపాదించగా శ్రీ ఎస్. వెంకట్ రామిరెడ్డి బలపరచారు.

తెలంగాణా ఎందుకు ? అన్న తీర్మానాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘం హాజీ అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి విషయ నిర్ణయ సంఘ సమావేశంలో ప్రతిపాదించగా శ్రీ టి. అంజయ్య బలపరచారు.

— — — :o: — — —

వెద్యకళాశాలల టెన్నిస్ పోటీలు

కాకినాడలో ప్రారంభం

కాకినాడ, జనవరి 11: అఖిలభారత వైద్య కళాశాల టెన్నిస్ పోటీ కు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. మాలకొండయ్య ఈనెల 6వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులు తమ అధ్యయనంపట్ల అధికంగా దృష్టిని కేంద్రీకరించాలని ఆయన ఈ సందర్భంలో విజ్ఞప్తి చేశారు. రంగరాయవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రామచంద్రరావు స్వాగతోపన్యాసం చేశారు.

ఆథలిటిక్ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. సిద్ధయ్య స్వాగతం చెప్పారు. పోలీసు ఆడిషనల్ సూపరింటెండెంటు శ్రీ బి. హెచ్చారరెడ్డి అధ్యక్షత వహించారు. కెప్టెన్ శ్రీ టి. ప్రభాకరరావు కరెస్పాండెంటు క్రీడాకారులను పరిచయం చేశారు.

పోటీ ఫలితాలు ఇవి : శ్రీ వి. రామకుమార్ (కాకినాడ), శ్రీ మదనమోహన్ (వరంగల్) ను 6—2, 6—1 స్కోరుతో పోడించారు.

శ్రీ చంద్రశేఖర్ (గుంటూరు) శ్రీ వి. బి. పటేల్ (కాకినాడ)ను 4—6, 6—1, 6—0 స్కోరుతో పోడించారు.

శ్రీ వై. ఎస్. సచ్చిదానంద (బెంగుళూరు) శ్రీ పాలపర్తి (మద్రాసు)ను 6—1, 6—3 స్కోరుతో పోడించారు.

శ్రీ టి. సత్యనారాయణ (గుంటూరు), శ్రీ చంద్రశేఖర్ (వైజాగ్)ను 6—0, 6—1 స్కోరుతో పోడించారు. ఎస్. ఎస్. బలాజ్ (బెంగుళూరు), శ్రీ వి. రఘుకుమార్ (కాకినాడ) ను 6-2, 6-1 స్కోరుతో పోడించారు.

శ్రీ టి. సత్యనారాయణ (కాకినాడ) శ్రీ కె. సుధాకర్ (హైదరాబాద్)ను 6-3, 6-1 స్కోరుతో పోడించారు. శ్రీ దివాకర్ రెడ్డి (వైజాగ్), శ్రీ పి. పద్మనాభ సుందరం (మద్రాసు)ను 6-2, 2-6 6-3 స్కోరుతో పోడించారు. శ్రీ వి. కె., సుబ్బి (నాగపూర్) డాక్టర్ రామచంద్రారెడ్డి (వైజాగ్)ను 2-6, 6-3, 6-2 స్కోరుతో పోడించారు. శ్రీ విమోహబాబు (మద్రాసు), (శ్రీ ఎస్. శివప్రసాద్ (కాకినాడ) ను 6-0, 6-0 స్కోరుతో పోడించారు.

7వ తేదీన ఫలితాలు: సింగిల్సు శ్రీ టి. సత్యనారాయణరావు (గుంటూరు) శ్రీ ఎస్. ఎస్. బల్లాల్ (బెంగుళూరు)ను 6-2, 6-3 స్కోరుతో పోడించారు. డాక్టర్ ఎస్. వి. వి. ఎస్. మూర్తి (వైజాగ్) శ్రీ టి. సత్యనారాయణ (కాకినాడ)ను 6-2, 6-3 స్కోరుతో పోడించారు. శ్రీ వై. ఎస్. సచ్చీంద్ర (బెంగుళూరు) శ్రీ ఎస్. రామకృష్ణ (గుంటూరు)ను, 6-2, 6-2 స్కోరుతో పోడించారు. శ్రీ వి. కె. నవీన (నాగపూర్), శ్రీ ఎం. వి. మోహన్ (వరంగల్)ను 6-3, 6-1 స్కోరుతో పోడించారు.

డబుల్సు ఫలితాలు:

ఆంధ్రవైద్య కళాశాల (వైజాగ్) జట్టు రంగరాయ కళాశాల (కాకినాడ) బి. జట్టును 6-1, 4-6, 6-3 స్కోరుతో పోడించింది.

గుంటూరు వైద్య కళాశాల (గుంటూరు) జట్టు కాకతీయ వైద్యకళాశాల (వరంగల్) జట్టును 4-6, 6-1, 6-2 స్కోరుతో పోడించింది.

ఆంధ్రవైద్య కళాశాల (వైజాగ్) జట్టు ప్రభుత్వ కళాశాల (నాగపూర్) జట్టును 6-6-0 స్కోరుతో పోడించింది.

మద్రాసు వైద్యకళాశాలజట్టు, ఉస్మానియా వైద్య కళాశాల జట్టును 6-0, 6-0 స్కోరుతో పోడించింది.

వీలునామా నోటీసు

పిల్లు కేసు నెం. 1 of 1970

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకా ఏలూరు శివారు తిమ్మారాజపాళెంగ్రామ కాపురస్తుడు చెన్నుపాటి వీరయ్యగారి కుమారుడు లక్ష్మయ్య తనకు నల్గొండ జిల్లా పాలకూరునగరు తాలూకా పెంచికల దిన్నె గ్రామములో యున్న యు. 5—00 అందు యుకరముల భూమిని తన అనంతరం తనకు కుమారుడైన సీతారామయ్య యొక్క కుమార్తె "నందిత" అను నామె యు. 2—00 రెండు యుకరములు స్వాధీన పర్చుకొని దాన విక్రయాది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించులాగున్నాయి. 1—50 తన కుమార్తె కల్పనా దత్తు యొక్క, కుమార్తెలయిన లలిత", "సుమిత, ప్రవంతి అనువారలు స్వాధీనపర్చుకొనిదాన విక్రయాది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించులాగున్నవి మిగతా యు. 1—50 లు తన తండ్రి చెన్నుపాటి వీరయ్య స్వాధీనపర్చుకొని దాన విక్రయాది హక్కులతో అనుభవించులాగున్నా ఒకవేళ నదరు వీరయ్య నదరు యు 1—50 లను గురించి యెట్టి అన్యాక్రాంతములు చేయకుండా చనిపోతే యదరు నదరు వీరయ్య అనంతరం చెన్నుపాటి వీరయ్య కుమారుడు హనుమంతరావు అను నతను స్వాధీన పర్చుకొని దాన విక్రయాది హక్కులు లేకుండా అందలి అయిదజను ఆనుభవించులాగున్న నదరు హనుమంతరావు అనంతరం అలని వారసులు సర్వహక్కులతో అనుభవించులాగున్నవి మొదలుగాగల సంగతులతో 6—12—1968వ తేదీన ఒకవీలు నామా వ్రాయించియిచ్చి యుండెనియు అది రిజిస్ట్రేషను చేయించకుండా 9—12—1968 వ తేదీన నదరు చెన్నుపాటి లక్ష్మయ్య విజయవాడలోని ఉపాధ్యాయ పెదేమను ఆఫీసులో లిఖరు వ్యాధి వలన చనిపోయెనియు చెప్పుచూ కృష్ణా జిల్లా విజయవాడ 'సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా విజయవాడ ప్రజాశక్తి నగరు కావురస్తులైన చెన్నుపాటి రామస్వామిగారి కుమారుడు అయిన వీరయ్య వీలునామా ఉత్పత్తిని గురించి విచారించి రిజిస్ట్రేషను చేయవలసినదిగా కోరుచూ 7—1—70వ నదరు వీలునామాను ఈ ఆఫీసులో దాఖలు చేసెను. నదరు వీలునామా ఉత్పత్తిని గురించ

బందరు రేవు అభివృద్ధి

శాస్త్రి ప్రభుత్వం కృషిపై గవర్నర్ వివరణ

(స్వకీయ విశేషము)

బందరు, జనవరి 11 : కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, బందరు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ సన్నాల వేణుగోపాలరావు వేసు ఉల్లాసపరిషత్ హాలులో రాష్ట్ర గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌కి సన్మాన పత్రాలు సమర్పించారు. బందరు రేవు అభివృద్ధి కోసం బందరు పరిశ్రమీకరణ బోర్డు పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే కృషి చేస్తోందని గవర్నరును కోరారు. పురపాలక ప్రాథమ్యాలు మార్చిన ప్రణాళికలో చేపట్టిన, పట్టణ సంఘం సిఫారసులను అమలుజరపాలని కోరారు.

గవర్నరు సమాధానమిస్తూ తుఫానులను, దుర్భిక్షాలనీ తట్టుకుని నిలబడిన ప్రజలను అభినందించారు. ప్రభుత్వం వారికి శాయశక్తులా సాయపడుతున్నదన్నారు. మన సమస్యల పరిష్కారానికి జీవన ప్రమాణాల మెరుగుదలకు వ్యవసాయం ఒక్కటే చాలదని, కుటీర, అణు పరిశ్రమలను కూడా నెలకొల్పవలసి వస్తుందని సముద్రతీరం చాలా ఉన్నదని, దానిని పూర్తిగా వినియోగించుకోవాలని చెప్పారు.

బందరు రేవును ముఖ్య తరగతి రేవుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

కృష్ణా జిల్లా కేంద్ర పట్టణంగా బందరే తగినదని పేర్కొన్నారు.

పరిషత్ హాలులో ఏర్పాటు చేసిన ప్రదర్శనాన్ని గవర్నర్ తిలకించి ప్రశంసించారు. డి.పి.ఆర్.ఓ. శ్రీ రామకృష్ణా రెడ్డి సమాచార విభాగాన్ని చక్కగా ఏర్పాటుచేశారు.

విజయవాడలో చేతి వస్తువుల ఎంపోరియం భవనానికి గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ శంకుస్థాపన చేసినప్పటి ఫొటో.

పాక్ పౌరులపై భారత దళాల కాల్పులు

పాకిస్తాన్ ఆరోపణ

రావల్పిండి, జనవరి 11 : తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారత సరిహద్దు దళాలు పాకిస్తాన్ పౌరులపై ఎలాంటి కవ్వింపు లేకుండానే జరుపుతున్న కాల్పులు, భారతీయుల దురాక్రమణ కార్యకలాపాల పట్ల పాకిస్తాన్ నిన్న భారత్‌కు నిరసన తెలిపింది.

ఇక్కడి భారత హైకమీషనర్‌కు ఒక నిరసన పత్రం అందజేస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి తక్షణం చర్యలు గైకొనవలసిందని, పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల శాఖ భారత ప్రభుత్వాన్ని కోరింది.

సరిహద్దులో శాంతియుత పరిస్థితుల పరిరక్షణ దృష్ట్యా అలాంటి చర్యలు అవసరమని పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

జనాభా నియంత్రణకు పుర పాలక సంఘాలు, జిల్లా పరిషత్‌లు కృషి చెయాలి

గుడివాడ సభలో గవర్నరు సూచన

(స్వకీయ విశేషము)

గుడివాడ, జనవరి 11 : ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పురపాలక సంఘాలు, జిల్లా పరిషత్‌లు దేశంలో జనాభా నియంత్రణకు గట్టిగా కృషి చేయాలని వున్నదని కాని పక్షంలో పరిస్థితి పరిష్కారానికి మన పితా ఎలా పుంటుందో చెప్పలేమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నిన్నటికిక్కడ అన్నారు.

సాంఘిక ప్రభుత్వ ఉపదేశకులతో కుటుంబ నియంత్రణ విభాగం భవనానికి శ్రీ దేశాయ్ నిన్న శంకుస్థాపన చేశారు.

కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

గవర్నర్ ఆరోగ్య కార్యక్రమ దగ్గరకు రాగానే ఆరోగ్య పూర్ణకుంభంలో స్వాగతం ఇచ్చారు.

వైద్య, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి. రామనాథ్ స్వాగత పత్రం సమర్పించారు. 1969—70 లో రాష్ట్రంలో 26 ఆసుపత్రులలో రు. 34.80 లక్షల ఖరులో స్టెరిలైజేషను వార్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించినదని, కృష్ణా జిల్లాలో గుడివాడ, బందరులలోని ఆసుపత్రులలో ఈ విభాగాలు నిర్మాణం అవుతాయని ఆయన తెలిపారు. 20 పడకల విభాగం కు జారు కావడానికి అయిన ఖర్చులో సాలుకు 200 సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు చేయుటలో వున్నదని, కాగా తూర్పుగోదావరి అధికారి డాక్టర్ పుచ్చయ్యదాసు సాలుకు 1200 శస్త్ర చికిత్సలు చేశారని ఆయన తెలిపారు.

శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తన అధ్యక్షోపన్యాసంలో గుడివాడ ఆసుపత్రి స్థితిగతులను మెరుగుపరచాలని, తుపాను దెబ్బతిన్న రైతులకు సాయపడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గవర్నరు శ్రీఖండూభాయ్ దేశాయ్ ప్రసంగిస్తూ దేశ జనాభా 20 సంవత్సరాలలో 37 కోట్లనుంచి 84 కోట్లకు పెరిగిపోయిందని ఉత్పత్తి కూడా బాగా పెరిగినా, జనాభా పెరుగుదల అధికంగా వుండడం వల్లనూ ప్రజల జీవన ప్రమాణం మీరు మెరుగుపడలేదని అందుచేత జనాభా నియంత్రణ అవసరమని చెప్పారు.

ఇద్దరుకంటే పిల్లలు వుండ కూడదని, ఆలా చేయకపోతే మనం ఎంత ఆర్థికాభివృద్ధి సాధించినా ప్రయోజనం వుండదని చెప్పారు.

శ్రీ దేశాయ్ నిన్న గుడివాడ చేరుకోగానే పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి సత్యనారాయణ, ఆర్. డి. ఒ. శ్రీ ఎం. నారాయణ, శ్రీ ఘంటా కృష్ణమూర్తి, ఎం. ఎల్. సి. ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ప్రయోజనాత్మక చిత్రాలకు తెలుగు దేశంలో ఆదరణ

"మనుషులు మారాలి" శతదినోత్సవ సభలో ప్రముఖుల ప్రసంగాలు

విజయవాడ, జనవరి 11: ప్రయోజనాత్మక చిత్రంగా తెలుగు ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుని, అన్ని రకాల ప్రేక్షకుల ప్రశంసలను, మన్ననలను పొందిన జెమినీ పిక్చర్స్‌వారి "మనుషులు మారాలి" చిత్రం శతదినోత్సవం నిన్న ఇక్కడ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో సుమారు 10 వేల మంది ప్రేక్షకుల సమక్షంలో అతిథైభవంగా జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ నటుడు శ్రీ ఎస్. వి. రంగారావు ప్రసంగిస్తూ ఈ చిత్రం ప్రజల మనస్తత్వాన్ని, వారి దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకుని వారి మనసులను ఆకట్టుకునేటట్టు తీసినదని అన్నారు. చిత్రంలోని నటీనటులంతా చక్కని నటన ప్రదర్శించారని ఈ చిత్రం ఇంతగా విజయవంతం కావడానికి దర్శకుని ప్రతిభ కారణమని ఆయన వివరించారు.

దాశరథి మాట్లాడుతూ ఈ చిత్రంలో ప్రతి పాత్ర సజీవమైనదని, శ్రీమతి శారద తమ పాత్రలో జీవమైనదిగా చిత్రించిందని ప్రశంసించారు.

ఆరుద్ర మాట్లాడుతూ ప్రయోజనాత్మక చిత్రాలను తెలుగుదేశం ఆదరిస్తుందని ఈ చిత్రం నిరూపించిందన్నారు.

ఉత్తమ నటనకుగాను పూర్వశి అవార్డును పొందిన శ్రీమతి శారద మాట్లాడుతూ విన్సెంట్ మళియాళంలో తులాభారం తీసి అందులో తనకు ఈ పాత్ర నిచ్చి ప్రోత్సహించారని, ఈనాడు తనకు పూర్వశి అవార్డు లభించడానికి కారకులు వారేనని అన్నారు. ఆ చిత్రాన్ని తెలుగులోనిర్మించి, తనకు మళ్లీ ఆ పాత్రను ఇచ్చి, తన నటనలో మెరుగులు దిద్దిన దర్శకుడు శ్రీ మధుసూదనరావుకు కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీమతి నిర్మల సహజ నటన చైదు వ్యంతో, మనుషులు మారాలి చిత్రంలో తన పాత్రను అభినయించి ప్రేక్షకులను అలరించవేశారు.

నాగభూషణం తన సహజమైన్య ధోరణిలో ప్రసంగించి పద్యములను అనర్గళంగా వినిపించారు.

శోభనబాబు, హరనాథ్, కాంచన కూడా తమ ప్రసంగాలలో ఈ చిత్రం తమను ఎలా ప్రభావితం చేసినదీ వివరించారు.

దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో మార్పు రావాలనే ఉద్దేశంతో ఈ చిత్రం నిర్మించబడిందని, మన సమాజంలోని ప్రస్తుత పరిస్థితులను గురించి ప్రేక్షకులకు ఆలోచన కలగ చేయడమే దీని ఉద్దేశం అన్నారు.

ప్రేక్షకులు ఎప్పుడూ మార్పుకోరతారని, సమస్యే వారిలోనైన చిత్రాలు తీస్తే వాటిని అప్పుడు ఆదరిస్తారని ఈ చిత్రం ఋజువు చేసిందని ఆయన పేర్కొంటూ, ఈ చిత్ర నిర్మాణంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు.

శ్రీ ఎస్. వి. రంగారావు, చిత్రంలోని నటీనటులు శోభన్‌బాబు, శారద, హరనాథ్, కాంచన, నాగభూషణం, రాజేశ్ దేవరావు, దర్శకుడు వి. మధుసూదనరావు, రచయిత బొల్లిముంత శివరామకృష్ణ, పాటల రచయితలు శ్రీశ్రీ, ఆరుద్ర, నారాయణరెడ్డి, దాశరథి, జెమిని సంస్థకు చెందిన ఎస్. ఎస్. బాలన్, చిత్ర సాంకేతిక నిపుణులు నేదిక నిలయకరించారు.

జెమిని సంస్థవారుదర్శకునికి, చిత్రనటనటులకు సాంకేతిక నిపుణులకు, సంగీత దారులకు, ఎక్జిబిటర్లకు ట్రోఫీలు బహూకరించారు.

సంగీత దారులైన నవయుగ సంస్థవారు నిర్మాతలకు ట్రోఫీ బహూకరించారు.

ప్రారంభంలో సభాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. రంగారావుకు, మనుషులు మారాలి చిత్ర నటీనటులు, సాంకేతిక బృందానికి నవయుగ సంస్థవారు సన్మాన పత్రాలు సమర్పించారు. ఆన్నపూర్ణ ఆర్ట్స్ ఎస్. పోలీయస్‌వారు కూడా సన్మాన పత్రం సమర్పించారు. నవయుగ తరపున శ్రీ కాట్రగడ్డ నరసయ్యనందన సమర్పణ చేశారు.

ఈశత దినోత్సవ కార్యక్రమానికిముందు మధ్యాహ్నం 12—30 గంటలకు ఈచిత్ర నటీనటుల సాంకేతిక నిపుణుల గౌరవార్థం నవయుగ ఫిలిమ్స్‌వారు ఆంధ్ర ఫిలింఛాంబర్ భవనంలో విందు చేశారు.

బయూఫా రాజధాని ఫెడరల్ సేనలవం

లాగోస్, జనవరి 11 నేర్పాటు బయాఫ్రా రాజధాని నగరమైన ఆబేకిని ఫెడరల్ సైనిక దళాలు వశపరచుకున్నట్లు ధ్రువీకరించబడ్డ వార్తలు తెలియజేస్తున్నాయి.

పరిసితుల మెరుగుదలకు బలహీనవర్గాల స్వయంకృషి

తెనాలి సదస్సులో సంజీవయ్య ఉద్బోధ

తెనాలి, జనవరి 11 చెరుకుపడిన తరగతులవారు, సమాజంలోని జరిగిన పర్యాలు ఇతరులు తెలియాలి అనియు, వారు తమ కాళ్ళమీద తాము నిలబడి, తమ పరిస్థితి మెరుగు పర్చుకోవడానికి కృషి చెయాలని, కేంద్ర మాజీ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్నటికిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రాంగంలోని 17వ అధికరణం అస్పృశ్యతను రద్దుపరిచి, దానిని శిక్షార్హమైనదిగా నేరంగా ప్రకటించి వున్నదని, దీని స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ఈ నిబంధనను సక్రమంగా అమలుపరుచడానికి మార్గం కనుగొనబడలేదని ఆయన చెప్పారు.

ఇక్కడి వి. ఎస్. ఆర్. కళాశాలలో జరిగిన సభలో, సంబంధించిన ప్రభుత్వ విధానం ఆర్థ్య అస్పృశ్యతపై వాలుగు రోజులపాటు జరిగిన సదస్సులో అంతర్గత వ్యవహారం చేస్తూ, దేశ సమైక్యతను కాపాడగలిగే ముఖ్యమైన తలచిత్తుతున్నదని, ఆయన అన్నారు. కాని సమాజంలో చైతన్యకోసం సంస్థలో ప్రజల సాంఘికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి వుండే వస్తున్నారు వున్నప్పుడు జాతీయ సమైక్యత ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు.

సమానత్వం వాగ్దానం చేయబడిందని చెబుతూ, ప్రాథమిక సౌకర్యాలు కూడా లేని కుర్రవాడు, అన్ని సదుపాయాలు, సుఖాలు సమకూర్చబడిన కుర్రవానితో సమాన ఫీయాలో పోటీ చేయగలడా అని ఆయన ప్రశ్నించారు. వెనుకబడిన తరగతుల వారిలో సరైన అభ్యర్థులు దొరకలేదని చెప్పి, వారికోసం రిజర్వుచేసిన ఖాళీలను బయట వారితో భర్తీ చేయడం జరుగుతున్నదని ఆయన విమర్శించారు.

తాము హరిజనుల పక్షాన వాదించినప్పుడు తమను సర్వ తత్వాలవిగా చిత్రించడం జరిగిందని, కాని ఒక ముఖ్యమంత్రి తన మంత్రి వర్గంలోని 80 శాతం స్థానాలను తన స్వకులంవారికి యివ్వవలసి అయినను అలాగ అనలేదని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

బలహీనవర్గాలకు సహాయపడడానికి ప్రతి రాష్ట్రంలోని పెట్టుబడి సంస్థలమీద్వాటు పెయాలని ఆయన సూచించారు.

వి. బి. రాజు ప్రసంగం

రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ వి. బి. రాజు పూడిక తీయడం, కాల్వల మరమ్మత్తు చేయడం మొదలుగాగల పనులు రాష్ట్ర ప్రభుత్వం కాదని నిర్లక్ష్యం చేసి తన సహజ వైఖరిని చాటుకొంటున్నదని, ఇకనైనా ప్రత్యక్ష ఉద్యమం తప్పదని తీర్మానించారు.

పెద్దపు నీటి సరఫరాలో తెలంగాణాకు అన్యాయం

ప్రజాసమితి సదస్సు తీర్మానం — రోపణ : ప్రత్యేక రాష్ట్రం కావాలని ఏకగ్రీవంగా ప్రకటన

హైదరాబాద్, జనవరి 11 : భావితరాలకు దొపిడీ, అసమానతలనుంచి రక్షించడానికి తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి నివ్వాలని, తెలంగాణ ప్రజాసమితి నిన్న కోరింది.

వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, ఉద్యోగాలు, అదికార రంగాలలో తెలంగాణాకు జరిగిన అసమానాన్ని ప్రస్తావిస్తూ, సమితి మరొక ఒక తీర్మానం ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆంధ్రవాయకత్వాన్ని తెలంగాణానుంచి పట్టుబడ్డగా తొలగించి వేయండి. తెలంగాణ ప్రాంతం భవిష్యత్ ప్రమాదభరితంగా ఉన్నది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణము వల్లనే ఆంధ్ర పాలకుల అవివత్యాన్ని నిర్మూలించవచ్చును. అందువల్లనే తెలంగాణా ప్రజాసమితి తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచుతెనని కోరుతున్నది. ప్రత్యేక రాష్ట్ర సాధనకు దీక్ష వహించింది.

తెలంగాణా మహా సదస్సుకు శ్రీ కింది తీర్మానాలు వచ్చినవి.

"ఫజల్ అలీకమిషన్ సిఫారసులను, తెలంగాణ ప్రజలు వెల్లడించిన అసమానతలను పరిశీలించి ప్రత్యేక రాష్ట్రం చేస్తూ 1956లో కాంగ్రెస్ కట్టబడడం ద్వారా ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగింది. ఆ తర్వాత పరిణామాలు తెలంగాణా ప్రాంతంలో ఒక కోటి 50 లక్షల ప్రజలు వెల్లడించిన అసమానతలను ఋజువుపరిచాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక దోపిడీకి తెలంగాణా ప్రాంతం వ్యవసాయం ప్రధానంగా బలయింది. రెండు ప్రధాన ఇరిగేషను ప్రాజెక్టులు తీవ్రంగా నష్టపోయి చేయబడి తెలంగాణా ప్రాంతంలో నీటి ద్వారా సాగు చేసే భూమిని తగ్గించి, ఆంధ్ర ప్రాంతంలో మరాణి భూములు ప్రాంతాన్ని పెంచారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద తెలంగాణా ప్రాంతంలో నీటిద్వారా సాగుకు రావలసిన భూమిని రెండు లక్షల ఎకరాలు పైగా తగ్గించి ఆంధ్ర ప్రాంతంలో ఈ ప్రాజెక్టు క్రింద సాగు అయ్యే భూమిని పెంచారు. జస్టిస్ జాంలో పంజాబ్‌వలె తెలంగాణాను అభివృద్ధి పరచునట్టి పోరుపాడు ప్రాజెక్టు దేశానికి మరొక ధవ్యగారం అయింది. పోరుపాడు ప్రాజెక్టు క్రింద నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని 20 లక్షల ఎకరాల భూమి సేద్యపు నీరు లభించవలసి ఉండగా దాన్ని 5 లక్షల 70 వేల ఎకరాల భూమికి నీరుసరఫరా చేయగలిగినంతగా తగ్గించివేశారు. విశాఖపట్నం జిల్లాలో 20 లక్షల ఎకరాల భూమి సేద్యపు నీరు లభించవలసి ఉండగా దాన్ని 5 లక్షల 70 వేల ఎకరాల భూమికి నీరుసరఫరా చేయగలిగినంతగా తగ్గించివేశారు. విశాఖపట్నం జిల్లాలో ఇక్కడ కాల్వల మరమ్మత్తు చేయడం మొదలుగాగల పనులు రాష్ట్ర ప్రభుత్వం కావని నిర్లక్ష్యం చేసి తన సహజ వైఖరిని చాటుకొంటున్నది. ఇకనైనా ప్రత్యక్ష ఉద్యమం తప్పదు.

ఆశ్రమపారాలో పోలీసు కాల్పులు

డార్జిలింగ్ జిల్లాలో మిగతాచోట్ల ప్రశాంతత

సిలిగురి, జనవరి 11: ఇక్కడకు సమీపంలోని ఆశ్రమపారాలో ఒక ఇంటికి కొంతమంది రవుడీలు నిన్న సాయంకాలం నిప్పు అంటించినప్పుడు పోలీసులు మూడు రవుండ్లు కాల్పులు జరిపారు.

నిప్పు అంటించబడిన గృహంలో ఎవరూ లేరు.

సిలిగురిలోను, డార్జిలింగ్ జిల్లాలోని ఇతర ప్రాంతాలలోను నిన్న పరిస్థితి మామూలుగానే వున్నది.

రాష్ట్రమంత్రులు శ్రీ దేవప్రకాశ్‌రాయ్, శ్రీ కృష్ణచంద్ర హాల్దార్‌లు నిన్న ఇక్కడకు వచ్చి అధికారులతో పరిస్థితి గురించి చర్చించారు.

చండీఘర్ సమస్య :

గుర్నాంసింగ్, బన్సీలాల్‌లతో ప్రధాని చర్చల్లో కీలక దశ

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న, పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రులు సమావేశంలో చండీఘర్ సమస్యపై దాదాపు సంబంధపు సమాలోచనలు జరిపారు వారి చర్చలు "కీలకదశ"కు చేరుకున్నట్లు చెప్పబడుతున్నది.

ఆదివారం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ గాని, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌గాని, పత్రికా విలేకరులకు ఎడబాటు ప్రకటించినా నిన్న చర్చల ఫలితం వెల్లడించడానికి నిరాకరించారు.

పంజాబ్ ముఖ్యమంత్రి టెలిఫోన్ ద్వారా పర్యవసానం పంపి లాభేయనా సంచి ఇక్కడకు రప్పించడం జరిగింది. పంజాబ్ ముఖ్యమంత్రి సమావేశం జరిగే హాలులోనికి వచ్చేసరికే, హర్యానా ముఖ్యమంత్రి అక్కడ ఉన్నారు.

ఇక్కడి కపూర్తలా హౌస్‌లో పంజాబ్ ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో ఫిట్టగా మాట్లాడుతూ, పంజాబ్ వాదాన్ని తాము పంచ మార్లు కేంద్ర నాయకుల ముందుంచామని, నిర్ణయం భారం వారికే వదిలివేశామని తెలిపారు. ఒకవేళ ఏ నిర్ణయం చేయరాదనుకుంటే ప్రధానికి, దేశీయాంగ మంత్రికి పెక్కుసార్లు చెప్పామని ఆయన అన్నారు.

ఆయన నిన్న భారం తీరినట్టుగా కనిపిస్తున్నారని ఒక విలేకరి అనగా "నేను ఎప్పుడూ అలాగే ఉంటాను" అని పంజాబ్ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రశ్న : నిన్న సమావేశానంతరం, మీరు ఏం నిర్ణయానికి వచ్చారు ?

శ్రీ గుర్నామ్ సింగ్ : ఏమీ లేదు కేంద్ర ప్రభుత్వం చేసే నిర్ణయం అందరికీ అర్థంగా ఉండాలని మాత్రమే నేను చెబుతున్నాను.

పంజాబ్ ముఖ్యమంత్రి ఆ తర్వాత కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కలుసుకున్నారు.

ఉభయ ముఖ్యమంత్రులూ నిన్న రాత్రికి ఇక్కడనే ఉండిపోతున్నప్పటికీ, ప్రధానితో వారి తదుపరి సమావేశం లేదీగాని, సమయంగాని నిర్ణయించబడలేదు.

చండీఘర్ కాంగ్రెసు వర్గాల ప్రతినిధి వర్గం నేడు ప్రధానిని కలుసుకుని, నగరం భవిష్యత్తును నిర్ణయించడానికి నగర ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని కోరడం జరిగింది.

"చండీఘర్ సమస్యపై పంజాబ్, హర్యానాల మధ్యలో జాతీయ విద్యా సంస్థ అయిన పంజాబ్ విశ్వవిద్యాలయం నాశనం కాకుండా చూడాలనుకుంటే "కేంద్ర ప్రభుత్వం దానిని స్వాధీనపరుచుకోవాలి కుదా ఎలా చేయాలి" అని వారు తెలిపారు.

ప్రతినిధివర్గం సమావేశానికి పంజాబ్ ముఖ్యమంత్రి వ్యవహారిస్తూ, తాము విశ్వవిద్యాలయానికి ఏమాంటి హాని జరగనివ్వబోమని, అది ఇప్పటిలాగానే నిర్విఘ్నంగా సాగుతుందని, నిర్వహించబడుతుందని అన్నారు.

రాష్ట్రపతి ఎమర్జెన్సీ సమావేశం, నేటి సమస్యపై ప్రధానిని కలుసుకుని "చండీఘర్ ఏంటి అంశాల విషయంలో చర్చల్లో సాధ్యమైన దారుల సైతం తిరుగుకొనరాదని, దశాబ్దాల సమస్య సంప్రదాయబద్ధంగా సంక్షేమానికి కాపాడాలి"గా గట్టిగా చెప్పారు.

ప్రతినిధివర్గం సమావేశానికి పంజాబ్ ముఖ్యమంత్రి వ్యవహారిస్తూ, తాము విశ్వవిద్యాలయానికి ఏమాంటి హాని జరగనివ్వబోమని, అది ఇప్పటిలాగానే నిర్విఘ్నంగా సాగుతుందని, నిర్వహించబడుతుందని అన్నారు.

రాష్ట్రపతి ఎమర్జెన్సీ సమావేశం, నేటి సమస్యపై ప్రధానిని కలుసుకుని "చండీఘర్ ఏంటి అంశాల విషయంలో చర్చల్లో సాధ్యమైన దారుల సైతం తిరుగుకొనరాదని, దశాబ్దాల సమస్య సంప్రదాయబద్ధంగా సంక్షేమానికి కాపాడాలి"గా గట్టిగా చెప్పారు.

ఎ. ఐ. టి. యు. సి. వార్షిక మహాసభ

గుంటూరులో జనవరి 28 నుండి ప్రారంభం

గుంటూరు, జనవరి 11 : అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ 28వ వార్షిక సమావేశాలు జనవరి 28వ తేదీ నుండి గుంటూరులో ఇక్కడ ప్రత్యేకంగా ప్రముఖ కార్మిక నాయకులు స్వర్గీయ మహమ్మద్ సుబ్బాయ్ స్మారకంగా నిర్మించిన మహమ్మద్ సుబ్బాయ్ నగర్‌లో జరుగుతాయి.

మహాసభలకు హాజరయ్యే ప్రతినిధులకు మంగళగిరి రోడ్డులో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజారావు గారు, నాయకులు అప్పిన పంచు అధ్యక్షత, కార్యదర్శులు శ్రీ కనుపర్తి నాగయ్య, శ్రీ ఎం. ఎ. ఖాన్ సమక్షంలో కలసి మహాసభ ఏర్పాట్లను తనిఖీ చేశారు. దాదాపు ఆరు వేల మంది ప్రతినిధులు పాల్గొనగలరని అంచనా. బెజవాడనుండి రెండు ప్రత్యేక రైళ్లలో ప్రతినిధులు రాగలరని ఆంధ్ర సంఘం తెలియజేసింది. మహాసభ కోసం ఇంతవరకు రూ. 25 వేలు విరాళాలు వసూలు అయ్యాయి. మరో 25 వేల రూపాయల వరకు వస్తాయని నిర్వాహకులు తెలిపారు.

మదరాసు రేసులు 1969-70

బుధవారం... 14 జనవరి 1970

ది సౌత్ ఇండియా జెర్సీ స్టేక్స్

IV అసిస్టెంట్ సిటీసివిల్ కోర్టు, మద్రాస్
O.S.నం. 3796/1969

వాది : యం. పి. రమణమూర్తి.

ప్రతివాదులు: 1. మన్నే కోటయ్య, 2. మన్నే వెంకటరత్నం (సైనికు) గార్డియన్ మన్నేకోటయ్య, కొప్పెలుగ్రామం, ఒంగోలు తాలూ

వాది ప్రతివాదులపై వారు పోరు భ్రమరాంబకు 20.7.67 వ్రాసి యిచ్చిన అండీమోటు పై చేరవలసినబాకీ రూ. 1711-40 కు అలాగే నష్టాలు వేయులకు వేసిన పై దావా 27-1-70 తేదీ పై కోర్టులో నాయిదాఅయివున్నదని నోటీసుచేయడమైనది.

పి. శేషయ్య & పి. రాఘవయ్య, వాది తరపు వకీళ్లు.

నిముషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

ప్రభావంవల్లన్!

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ - హైదరాబాదు - సికింద్రాబాదు

జలుబులను తలనొప్పి, పెడుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. దాదాగా ఉన్న రోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలనుగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అలాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్నదబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

AM-5340

మా నాన్న నాకిచ్చాడు ఈ ఏఇఐ పంపు, మోటారు... ఇప్పుడు అవి నీవి.



AEI మీ నమ్మిన బంటు

పంపులు
యూనిట్ కన్స్ట్రక్షన్
ఫ్రెక్సిబిల్ కప్లర్లు
మోటార్లు
3 హా. ప., 5 హా. ప., 7.5 హా. ప., మరియు 10 హా. ప. వ్యవసాయ అవసరాలకు తగినవి. మీ గాలే మీ అవసరానికి తగిన రకరకాల మోటర్లున్నాయి.
ఎప్పుడూ వాడండి ఏఇఐ డిటిసి 80 స్టార్టర్లు.



అబ్బాయిగా

మా ఆతర్నైజాడు డీలర్లు— * మోటారు అండ్ జనరల్ స్టోర్సు, సూర్యాబాగ్, విశాఖపట్నం. * గాంధీనిలోట్రోర్సు, విజయనగరం. * రామారావు, ఎలక్ట్రికల్ డీలరు, రాజమండ్రి. * విజ్ఞ ఎంటర్‌ప్రైజెస్, పద్మావతి మార్కెట్, రాజేంద్రనగరం. * శేఖర్ & రావ్, కాస్టింగుల పేటి, విజయవాడ. * సుందరరాజులు అండ్ కో, గాంధీనగర్, వెంకాటరు. * జనతాఇంజనీరింగ్ కంపెనీ, బ్రుంబాబజ్, వెంకాటరు. * మిడ్‌లాండ్ కో, హైదరాబాదు, విశాఖపట్నం. * యునైటెడ్ ఎలెక్ట్రికల్ కంపెనీ, ఆంధ్రరత్నరోడ్ పీరాల/బాపట్ల. * శ్రీరామవెంకటరావు అండ్ జనరల్ స్టోర్సు, గాంధీబజార్, అనంతపురం. * కైలాంకర్ ఎలెక్ట్రికల్స్, తిరుపతి. * పంచ్రాంజనీరింగ్ కంపెనీ, జి.పి. ఎక్ రోడ్, తిరుపతి.

భాభా అటామిక్ రిసర్చి సెంటర్

టెండరు నోటీసు

ఇండియా ప్రెసిడెంటు తరఫున ట్రాంబే ముంబయి, భాభా అటామిక్ రిసర్చి కేంద్రము యొక్క ప్రధానాధికారి యీ క్రింద వివరించిన వాటికై సీల్డు టెండర్లు ఆహ్వానించుచున్నారు.

1. BARC/P/MIA/469 దాని అరు తేది 18—2—1970. టెండరు స్పెసిఫికేషనులు ప్రకారము 230 V 50 HZ మీద పనిచేయుటకు తగినట్టి జి. పి. స్టాండర్డ్/డిఫరెన్షియల్ కాల్కులేటర్—1.

2. BARC/P/MIA/2333 దాని అరు తేది 18—2—1970. పొట్యాషియంనందు రోడోమైన్ బి డై మెజర్మెంటుకు ఫ్లూరోమీటర్ మరియు ఉపకరణముతో కూడిన పొట్యాషియంకు సంబంధించిన ఫ్లూరోస్పెక్స్—1.

3. BARC/P/MIA/2312 దాని అరు తేది 18—2—1970. మాగ్నెండరు స్పెసిఫికేషనుల ప్రకారము వాక్యూమ్ అల్ట్రావైలెట్ రీజన్‌పందు ఉపయోగించుటకు కాన్‌కేవ్ డిఫ్రాక్షన్ గ్రేటింగ్—1.

4. BARC/P/MIA/2344 దాని అరు తేది 19—2—1970. ఎ. సి., డి. సి. లకు 4½ డిజిట్లుగల డిజిటల్ మల్టీ మీటర్ మరియు 230 వాల్ట్స్ 50 సైకిల్సుమీద పనిచేయుటకు తగిన సిస్టెమ్స్—1.

5. BARC/P/MIA/2343 దాని అరు తేది 19—2—1970. మాగ్నెండరు స్పెసిఫికేషనుల ప్రకారం 230 ± 10 వోల్ట్స్ 50 సైకిల్సుమీద పనిచేయుటకు తగిన స్ట్రిప్ ఛార్ట్ పొటెంటియోమెట్రిక్ రైటర్ 24 పాయింట్ టెంపరేచర్ రికార్డర్—1.

6. BARC/P/MIA/2298 దాని అరు తేది 19—2—1970. ఒకే దఫా రికార్డుగా రికార్డింగ్ ఛానెల్సు రెండు గల రెండు కలుపుల రికార్డరు 12 ఛార్ట్ పేట్టుతోను, యితర పరికరములతోను—1.

7. BARC/P/MIA/2166 దాని అరు తేది 20—2—1970. మాగ్నెండరు స్పెసిఫికేషనుల ప్రకారం రెండు వాక్యూములు మధ్యగల కాలరిమానమును మార్చుటకు ఎక్స్‌ట్రాపిక్ గైమర్—1.

8. BARC/P/MIA/2348 దాని అరు తేది 20—2—1970. ఎం. పి. స్టీల్‌కు 1200 కేలరీల సర్టిఫైడ్ గ్రేటింగ్, మొదటి ఆర్డరుతో 10,000 పి వెలుసగలిగి, తగిట్టి ట్రిపుల్ గ్రేటింగ్ మౌంట్‌తోనున్న ర్యాంక్ ప్రెసిషన్ స్పెక్ట్రోగ్రాఫ్‌కు సెంచిన మాడల్ ఇ 546 ఎలక్ట్రోడ్ స్పెక్ట్రోగ్రాఫ్—1.

9. BARC/P/LAB/3907 దాని అరు తేది 6—2—1970. వివిధ కలిపిటేషనల హీటింగ్ మాంటిల్స్—90.

10. BARC/P/MTL/3758 దాని అరు—తేది 13—2—1970. కార్బన్ స్టీల్ బట్ వెల్డింగ్, స్క్రూడ్, కాపర్ వెల్డ్ పిట్టింగులు.

11. BARC/P/ELE/5447 దాని అరు తేది 16—2—1970. ఫ్రాన్సిస్ మెర్క్యురీ పవర్ లాంపుల కొరకు ఫిక్స్‌చర్స్—386.

12. BARC/P/EEQ/2202 దాని అరు తేది 16—2—1970. రాడ్‌స్టాన్ ఆటామిక్ పవర్ ప్రాజెక్టుకు—ఇంటర్నల్ వైరింగు మరియు ఆర్మేచరీ ఉపకరణములో పూర్తిగానున్న 415 V 3 ఫేజుల 50 సి/ఎస్ మెటల్ పూతగల స్విచ్ గీర్లు నిర్మాణము చేయుట—1.

13. BARC/P/EEQ/2194 దాని అరు తేది 16—2—1970. రాడ్‌స్టాన్ ఆటామిక్ పవర్ స్టేషనుకు మా స్పెసిఫికేషనల ప్రకారం ఇంటర్నల్ వైరింగ్ మరియు లాస్ ఎక్విప్‌మెంటులో పూర్తిగా నంటోన్న మూడు పై డ్రైవర్ కంట్రోల్ పర్పుకు ఒక కంట్రోల్ పానల్ నిర్మాణము చేయుట—1.

14. BARC/P/ENG/5254 దాని అరు తేది 10—2—1970. తారాపూర్ ఆటామిక్ పవర్ ప్రాజెక్టుకు మా డ్రాయింగుల ప్రకారం ఎ.ఎస్.టి.ఎం. 240 ఎస్. ఎస్. 316 తో తయారైన వాటర్ స్ప్రెయినర్ బాస్కెట్లు—8.

15. BARC/P/ENG/5919 దాని అరు తేది 9—2—1970. రాడ్‌స్టాన్ ఆటామిక్ పవర్ ప్రాజెక్టుకు టెండరు డాకుమెంటు మరియు డ్రాయింగుల ప్రకారము బాయిలర్లకు కావలసిన ఇన్‌సులేషన్ కాబినెట్లు—రెండు కాబినెట్లు గల రెండు సెట్లు.

16. BARC/P/MTL/3714 దాని అరు తేది 27—2—1970. మీడియం పోట్ రోల్డ్ ప్లేటులు. ఎ. ఎస్. టి. ఎం. ఏ—106 (గ్రేడ్ బి. 273.05 ఎం. ఎం. థిక్—40.53 మీటర్లు (19 నెంబర్లు) 323.850 ఎం. ఎం. థిక్—36.50 మీటర్లు (19 నెంబర్లు).

17. BARC/P/CAP/2025 దాని అరు తేది 18—2—1970. పూర్తిగా ఆటోమేటిక్ ఆయిల్ హయర్డ్ ప్యాకేజి స్పెసిఫికేషనుల ప్రకారం 100% పరీక్షించి పూర్తిగా పనిచేయుటకు తగిన స్ట్రిప్ ఛార్ట్ పొటెంటియోమెట్రిక్ రైటర్ 24 పాయింట్ టెంపరేచర్ రికార్డర్—1.

18. BARC/P/EEQ/2171 దాని అరు తేది 10—3—1970. మద్రాస్ ఆటామిక్ పవర్ ప్రాజెక్ట్ 25 ఎం. వి. ఏ. స్టార్ట్ అప్ మరియు యూనిట్ ఆక్సిలరీ ట్రాన్స్‌ఫార్మర్—2.

1 నుండి 10, 12, 16, 17 అయిటెముల టెండరు సెట్ల కాపీ ఒకటికి రు. 5/- చొప్పునను, 11, 13, 15, 18 అయిటెముల టెండరు సెట్ల కాపీ ఒకటికి రు. 10/- చొప్పునను చెల్లించి పొందవలెను. కంట్రాక్టు జనరల్ కండిషనుల కాపీ ఒకటికి 0-50 పై. చెల్లించి పొందవలెను. ఈ కాపీలు అకౌంట్స్ ఆఫీసరు (పి), 3 వ అంతస్తు, మెహల్టా బిల్డింగ్, పల్టన్ రోడ్, బొంబాయి—1 వారికి నండి ఆదయము 10 నుండి మధ్యాహ్నం 1 గంటవరకు శనివారము తప్ప యితర పనిదినములన్నింటిలోను పొందవచ్చును. 1 నుండి 6, 8, 16 అయిటములకు కావలసినవి నప్పుడు ఇంపోర్ట్ లైసెన్సు సంపాదించి చేయబడును. టెండరు దాఖలు చేయవలసిన ఆఖరు తేదీనాడు సా. 3 గంటల వరకు అందుకొనండి, అదేదినం సాయంత్రము 4 గంటలకు తెరువబడును. ఏ కారణము తెలుపక, తక్కువ టెండరునుగాని లేక యే టెండరునుగాని పాక్షికంగా లేక పూర్తిగా అంగీకరించు లేక నిరాకరించే అధికారము రిజర్వు చేసికొనబడి యున్నది. davp 645 (250)/69.

మురుగు పారుదల కృషికి గ్రామీణులతో డ్వాటు

తాడేపల్లిగూడెంలో సీఎం విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, జనవరి 11: ఆంధ్రప్రదేశ్ సంభవించుచున్న వరదలు, వర్షాలు, పైరులకు సంభవించుచున్న నష్టములను, తుఫాన్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు చేపట్టే పథకాల నిర్మాణ పర్యటనలో, గ్రామీణులు, వ్యవసాయదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సహకారముతో, సహకారము, ప్రభుత్వ నిధులను వినియోగించుకోవాలని, కేంద్ర నీటిపారుదల శాఖా మంత్రి, డాక్టర్ కె. యల్. రావు నల్లజర్ల మధ్యలో విలేకరులకు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్, 1969 సంవత్సరంలో, ఆంధ్రకోస్తా జిల్లాలకు అపారమైన నష్టం వాటిల్లినది. ఈ నష్టాన్ని తగ్గించుకునేటందుకు ప్రభుత్వమొక్కటే కాదు, ప్రజలు కూడా పాటుపడి పనిచేయవలసి వున్నదాయని, ప్రభుత్వమొక్కటే చేసి పనులు చేయలేమని మీరు కూడా పనిచేయుటమేమిటి ? అయినప్పుడు పనులు ఒక సంవత్సరాన్ని విడుచుకుంటేనే అంటే ఎవరిని వారు చంపుకోవటమే. అయినప్పుడు ఎవరూ చంపలేరు ఇదివరలో ఉన్నారు. ఇప్పుడూ ఉన్నారు ఇకముందూ ఉంటారు అని మరొక వాదన.

ఈ మూడు వాదనలను మొన్న ఉదయం ఇక్కడ రోటరీ ఆడిటోరియంలో ప్రముఖుల చాలామంది వినటం జరిగింది.

ఇటీవల విజయవాడ పట్టణంలో స్థాపించబడిన నేషనల్ డెమొక్రాటిక్ ఫోరం అధ్యక్షుడు 'భూపతులు', పనిచేసాడు అనే విషయంపై గోష్ఠి జరిగింది. ప్రముఖులు శ్రీయులు కొట్రగడ్డ రాజగోపాలరావు, గోపరాజు రామచంద్రరావు 'గోరా' నాస్తిక కేంద్రం స్వామి చిన్నయానంద ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

ఈ గోష్ఠి పట్టిన ప్రముఖులే అత్యంత ఆసక్తిని రేకెత్తించటం వల్ల పోలీసా నిండిపోయి అనేకులు పోలు బయటే కూర్చుండి ప్రసంగాలు వినవలసి వచ్చింది. అయినా ప్రచండ భానుని సూర్య కిరణ తాపాన్ని సంయతం సహిస్తూ అత్యంత శ్రద్ధతో వారంతా ఉపన్యాసాలు విన్నారు.

ప్రారంభ జాతీయ గీతాలాపన జరిగిన తరువాత నేషనల్ డెమొక్రాటిక్ ఫోరం అధ్యక్షులు శ్రీ టి. బలరామకృష్ణయ్య స్వాగతం పలికి గోష్ఠి కార్యక్రమాన్ని వివరించారు. శ్రీ కొంకిముళ్ల నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీరామచంద్రమూర్తి వందన సమర్పణ చేశారు. గోష్ఠి అనంతరం పక్షులు ముగ్గురు తమను ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ప్రేక్షకులు ఈ వాదనలన్నీ ఆనందాన్ని పొందవలెనా, సౌఖ్యాన్నైన వినయ పరిశీలనా పరిజ్ఞానాన్ని పొందామని సంతృప్తి చెందినట్లు భావించారు.

భవిష్యత్ పథకాల పరిణామ క్రమంలో ఒక స్థితిలో నేతృత్వ రూపాందించని అప్పటి నుండి మానవుడు అనుభవించిన శక్తిగలవన్న దైవాన్ని మానవుడు పరిధులనిధి ఏదీ లేని అంతరాన్ని సృష్టికి మించి అతీత పైన శక్తి బలే లేదని కాబట్టి భగవంతుడు విశ్వమంతా లేదని శ్రీ కొట్రగడ్డ రాజగోపాలరావు వివరించారు.

మానవుడు అజ్ఞానంలో వున్నప్పుడు ఒకప్పుడు భగవంతుడ్ని వారు కల్పిత చేసుకున్నారని, ఆ దశలో భగవంతుడు వారికి కొంత ప్రయోజనకారి అయి వుండవచ్చని, కాని ప్రస్తుతం మానవుడు సమర్థుడని అయిన కారణంగా ఆ భగవంతునితో అవసరం లేకపోతే గుడికాలు, చర్చి వుండటం ప్రమాదకరం అని కూడా హెచ్చరించారు. ఇంకా భగవంతుడు వున్నాడని ఎవరైనా అనుకుంటే వెంటనే అతడ్ని వంపివేయండి అని ప్రబోధించారు. భగవంతుని పేరిట అనేక పోరాటాలు జరుగుతున్నాయని, అంటరానితనం, పేదరికం మొదలైనవన్నీ భగవంతునిపేరుతో ప్రపంచంలో ప్రధానమైనవున్నాయని, అందువల్ల భగవంతుడులేనివాడు మానవజాతికి శత్రువు, సమాజాభివృద్ధికి ప్రజల విరోధి అని వివరించారు. భగవంతుడు తయారు చేసింది మానవులేనని, అందువల్ల మానవుల భగవంతునికన్నా గొప్పవారు కాని అతని భృత్యులు కారని స్పష్టం చేశారు.

శ్రీ స్వామి చిన్మయానంద ప్రసంగిస్తూ భగవంతుని పేరుతో ఏదైనా దుర్మార్గం జరుగుతుంటే ఆ దుర్మార్గాన్ని నిర్మూలించటానికి జరిగే కృషిలో తాము ఒక భాగస్వామి అన్నారు. జరుగుతున్న దుర్మార్గానికి మానవుని దుర్వ్యాపారం కారణంగాని దాన్ని భగవంతునికి ఆపాదించటం ధర్మం కాదన్నారు. ప్రతి మానవునిలో మేధస్సు పరిమితంగా వుంటుందని, మానవజాతి సంయుక్త మేధస్సుతో మనం భగవంతుడని భావన చేయవచ్చు నన్నారు. ప్రజల సంయుక్త అభిప్రాయాన్ని గుర్తించి మనం ప్రతి ఒక్కరం ఎలా నడుచుకోవాలో అలాగే సమస్త మానవాళియొక్క సంయుక్త మేధస్సును అనుగుణంగానే మన వ్యవహరించాలన్నారు.

భగవంతుడు ఒక ఆదర్శం. అన్ని రంగాలలోను పరిపూర్ణత్వం. ఆ స్థితిని చేరుకోటానికి నిరంతరం సాధన చేయాలన్నారు. ఆ స్థితిని ప్రతి మానవుడు ఎప్పుడో ఒకప్పుడు అందుకోగలడని, అలా అందుకోకలిగేదాకా ఆ ఆదర్శ మూర్తితో పనికు అవసరం తప్పదు అని స్పష్టం చేశారు.

కులత్వం గురించి ప్రేక్షకులలో ఒకరు లేవనెత్తిన ప్రశ్నకు స్వామీజీ సమాధానమిస్తూ, కులత్వాన్ని అందరం గర్హించవలసిందే కాని, కులత్వమన్నది మానవత్వం ప్రపంచంలో ఎప్పుడూ వుండక తప్పదు అన్నారు. మేధావులు, పరిపాలకులు, వ్యాపారస్థులు, శ్రామికోద్యోగులు ఏ రంగంలోనైనా ఏ సమాజంలోనైనా ఎప్పుడూ వుంటూనే వుంటారని వివరించేశారు. వీరిలో కొన్ని టోపులున్నాయని, అవసలు వ్యవస్థనే నిర్మూలించటం భావ్యమా అని ప్రశ్నించి, ఉపేక్షయవ్వడులు అనేక దుర్మార్గాలు చేస్తున్నారనే కారణంగా అసలు దాటికీయాలనే మన్న నిత్యశంకగలవా ? అని ఎదురు ప్రశ్న వేశారు.

కాకినాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పండిత పరిషత్సభలో అధ్యక్షత వహించిన ఆచార్య శ్రీ కొట్టగడ్డ కృష్ణమూర్తి గారు ప్రారంభోపన్యాసం చేస్తున్నారు. పక్కన ఆచార్య శ్రీ రేవెళ్ల సూర్యప్రకాశ శాస్త్రిగారిని సన్మానిస్తున్న దృశ్యం. పైపోలో ఎడమ ప్రక్కన నుండున్నవారు డాక్టరు కె. కృష్ణమాచార్యులుగారు అధ్యక్షవర్గపు ప్రధాన కార్యదర్శి.

ఇండియా కలడనెడి వాడు కలడో లేడో?

విజయవాడలో విప్లవ గోష్ఠిలో భిన్న వాదనలు

విజయవాడ, జనవరి 11 : భగవంతుడు అనేవి చెప్పుకుతగినవి ఒప్పుకున్నాక్షణం ఉండకు ఉన్నా. ఉన్నాడని ఇంకా ఎవరైనా భ్రమిస్తే వెంటనే చంపి పారవేయండి అని పిలుపు వచ్చింది. అసలు భగవంతుని చంపి పారవేయటమేమిటి ? అయినప్పు చంపటం అంటే ఎవరిని చంపం చంపుకోటమే. అయినప్పు ఎవరూ చంపలేరు ఇదివరలో ఉన్నారు. ఇప్పుడూ ఉన్నాడు ఇకముందూ ఉంటాడు అని మరొక వాదన.

తమ్మిలేరు, ఎర్రకాలువ, అనుసంధాన ప్రతిపత్తులు మనకూ ఉపయోగపడి అన్నారు.

ఎర్రకాలువ విషయములో 4 కోట్ల రూపాయలు ఖర్చుతో. ఇందులో 3 కోట్ల రూపాయలు ఖర్చు అయినవియు, అలాంటివిగలవు నేకరించే భూమికే 1½ కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వుంటుందనియు, మరి ఇప్పుడు. ప్రత్యామ్నాయంగా, అదనపు ప్రాంతం తీసికోవలసి నదియు, అటవీ శాఖవారు దీనికి అంగీకరించనదియు, డాం' కట్టుట బహుప్రయాసనియు, భూములు ప్రమాదకరమైనవి నుగానే, 10 కోట్ల రూపాయలు పరిధిగా ఇవ్వబోవుచుండదనియు, కనుక నీటిపారుదల నిపుణులతో కూడిన ఒక కమిటినినియమించవలసియని మంత్రి అన్నారు.

నల్లజర్ల సమితి అధ్యక్షులు, శ్రీ కె. శ్రీనివాసరావు, మంత్రికి స్వాగతం పలికారు. లోక్‌సభ సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ శాసన సభ్యులు, శ్రీ బి. విష్ణుమూర్తి, ఎర్రకాలవ ప్రాజెక్టును గూర్చి మంత్రికి వివరి పత్రాన్నిచ్చారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు, శ్రీ నవిలాల గోపాలకృష్ణయ్య, తమ ప్రసంగంలో, రాయలసీమ సమస్యలను, తుంగభద్ర ఉపప్రణాళికను 1969 సంవత్సరం ఆంధ్రదేశ చరిత్రలో ఒక కారణమైనదన్నారు. "పాత ప్రాజెక్టులు సమస్యలుకంటే, క్రొత్తవాటికి ప్రభుత్వం అనుమతిస్తాయి. పదేళ్ల పర్యటకి, పథకాలు పరిశీలనలో మిగతా పథకాలు ఇవ్వకుండా, తమ్మిలేరు, ఎర్రకాలవ ప్రాజెక్టులపై కొన్ని రిజర్వాయర్లు, డాములు, నిర్మాణాలు, నిర్మించి ప్రాంతాలను సాగునీటికి తీసికొనివస్తున్నారు. పరిధి నీటి నుండుకు చాలకు నీరాలేక నష్టపోయిన మీ తాత కుమారులు నిరాశులు చేసి నన్నారు" అని, డాక్టర్ రావు వివరించారు.

తమ్మిలేరు, ఎర్రకాలవ, అనుసంధాన ప్రతిపత్తులు మనకూ ఉపయోగపడి అన్నారు.

ఎర్రకాలవ విషయములో 4 కోట్ల రూపాయలు ఖర్చుతో. ఇందులో 3 కోట్ల రూపాయలు ఖర్చు అయినవియు, అలాంటివిగలవు నేకరించే భూమికే 1½ కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వుంటుందనియు, మరి ప్రత్యామ్నాయంగా, అదనపు ప్రాంతం తీసికోవలసి నదియు, అటవీ శాఖవారు దీనికి అంగీకరించనదియు, డాం' కట్టుట బహుప్రయాసనియు, భూములు ప్రమాదకరమైనవి నుగానే, 10 కోట్ల రూపాయలు పరిధిగా ఇవ్వబోవుచుండదనియు, కనుక నీటిపారుదల నిపుణులతో కూడిన ఒక కమిటినినియమించవలసియని మంత్రి అన్నారు.

నల్లజర్ల సమితి అధ్యక్షులు, శ్రీ కె. శ్రీనివాసరావు, మంత్రికి స్వాగతం పలికారు. లోక్‌సభ సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ శాసన సభ్యులు, శ్రీ బి. విష్ణుమూర్తి, ఎర్రకాలవ ప్రాజెక్టును గూర్చి మంత్రికి వినత

114 వేల ఎకరాల మెట్టకు నాగార్జునసాగర్ నుంచి నీరు

ఈ నెల 16 న కోదాడలో ప్రారంభం : ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నందిగామ, జనవరి 11 : నాగార్జునసాగర్ నుంచి ఒకలక్ష 14 వేల ఎకరాల మెట్ట ప్రాంతానికి నీటి సరఫరాచేసే కార్యక్రమానికి ఈ నెల 16న కోదాడవద్ద ప్రారంభోత్సవం జరుగనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ ఎన్. టి. రామారావు కళాశాలకు శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

ఈ శంకుస్థాపనోత్సవ సభకు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

పాలకవర్గ గౌరవ అధ్యక్షులు శ్రీ వి.ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ (విల్లికల్లు పంచాయితీ సమితి అధ్యక్షులు) స్వాగతం పలికారు. పాలకవర్గ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ (ఎం.ఎల్.సి.) శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, ఎన్. టి. రామారావుకు మంత్రులు జలగం వెంగళరావు, కాకాని వెంకటరత్నం, పి. వి. నరసింహారావుకు సన్మాన పత్రాలు సమర్పించి ఖద్దరు పూలదండలు నూతన వస్త్రాలు బహూకరించారు.

రామారావు ప్రసంగం

ప్రసంగంలో శ్రీరామారావు ప్రసంగిస్తూ "నేను సినీ రంగంలో ప్రవేశించి 22 సంవత్సరాలయినా నందిగామనేనడవకుండారాలేదు. అయినా నాపై ఇంతటి అభిమానానికి నేనెలా పాత్రుడనైనానో నాకే తెలియటం లేదు. నేనేమీ యోగినికాదు, ఋషి పుంగవుడ్ని కూడా కాదు. మహా నాయకుడ్ని అంతకన్నా కాదు. కేవలం కళాకారుడ్ని. కళాకారుల పేరిట ప్రజాసంస్థలు ఎలా పోషింపబడుతున్నాయో ఈ సంస్థ రుజువు చేస్తోంది. అధికారులు మంత్రులు, ముఖ్యమంత్రులు వస్తుంటారు. పోతుంటారు. కాని కళలుమాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయి."

"కళ కళకోసం కాదు. కళ దేశాభ్యుదయం కోసం. ప్రజాసేవచేసి తరించటానికి కళా సాధన ఒకమార్గం. నా ప్రజా సేవనుగుర్తించి నాపై అభిమానం పుంచి ఈ కళాశాలకు నాపేరు పెట్టుకున్నారు.

నేనేమి భయంఇవ్వలేదు. ఈ ప్రాంతపు వారి పేరేదైనా పెట్టండి. అందరం సహాయపడుదాం అన్నాను. కాని ఈ కళాశాల పాలకవర్గం వారంతా ఈ ప్రాంతపు ప్రజలంతా నాపేరు పెట్టాలని పట్టుపట్టుతున్నారు. అందువల్ల అంగీకరించాలి. అన్నారు. నిరసనా కాదనే సహాయోక్తి పోయింది. ఎంతో సంతోషంతోనే అంగీకరించాను.

నాపేరుపెట్టి నాపీద పెద్దభారం పెట్టారు. పేరు పెట్టటంతో సరిపోలదు. ఈ కళాశాల అభివృద్ధి చెందటానికి పాలకవర్గం వారు, ప్రజలు కూడా ఎంతో కృషిచేయాలి. ముఖ్యమంత్రిగారికికూడా మనవి చేస్తున్నాను. ప్రభుత్వ బాధ్యత కూడా ఎంతో వుంది. నాపేరు శాశ్వతం చేయడమేకాదు ప్రభుత్వం ఈ కళాశాల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేయాలి.

ఇక్కడికి విచేసిన అశేష ప్రజానీకం నాపై ప్రదర్శిస్తున్న ప్రేమాభిమానాలకు నేను పొంగిపోతుంటే నేను పొట్టపెట్టగా పైకిపిచ్చి ఈ సంస్థలు అందుకోవటానికి చేసిన కృషి జాపకం వస్తోంది అన్నారు.

అంతకు ముందు శ్రీరామారావు కళాశాల అధ్యాపకులు విద్యార్థుల సభలో ప్రసంగించారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం సాధించడానికి చిత్తశుద్ధితో దీక్షతో కృషి చేయాలని సలహా యిచ్చారు. జాతికి పతిశీలం అవసరం అని అందువల్ల విద్యార్థులు జాతి శీలాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. అని విజ్ఞప్తిచేశారు.

పాలకవర్గం తరపున ఈ కళాశాల అభివృద్ధికి 12 లక్షల రూపాయలు ఖరచుతుందని ఇప్పటికి 7 లక్షల రూపాయలు సేకరించటం జరిగిందని మరో రెండుమూడులక్షల రూపాయలు సేకరించగలమని మిగతామూడు లక్షల రూపాయలు తమకు సహాయం చేయవలసిందిగా శ్రీ రామారావుకు విజ్ఞప్తిచేశారు

ముఖ్యమంత్రి ప్రసంగం : ఎన్.టి రామారావు పేర ఈ కళాశాల ప్రారంభం కావటం. నా చేత శంకుస్థాపన చేయటం జరిగింది. కళాశాల అభివృద్ధి చెందుతోంది. కాని ఇంకా భవనాలు, ఆటస్థలం, హంగులు కావాలి. రామారావుగారి పేరు పెట్టాం కాబట్టి అంతా రామారావుగారే సూచికంటారనుకోవటం పొరపాటు. ఆయన ఎలాగూ అందుకు సహాయం చేస్తారు. కాని మీరందరు కూడా కృషి చేయాలి.

కళాశాల అంటే కేవలం భవనాలు ఒకటి కాదు. అన్నికులాలవారు, మతాలవారు ఇక్కడ సకల సౌకర్యాలతో చదువు చక్కగా చదువుకోవడానికు కృషి చేయాలి. నా చేత శంకుస్థాపన చేయించాం కాబట్టి అంతా ప్రభుత్వం సహాయం చేస్తుంది అనుకోటం కూడా పొరపాటు. ఉదారాభక్తిగా మేమూ కృషి చేస్తాము.

శ్రీ రామారావు మీ అందరి అభిమానంతో పైకివచ్చారు. తెలుగు మాట్లాడే ఒకవ్యక్తి మన రాష్ట్రంలోనేకాక, దక్షిణాది ప్రాంతమంతా కూడా భారతదేశమంతా గొప్పగా ప్రశంసింపబడుచున్నారు. ఎప్పుడైనా కాస్త రామా అనుకోవాలంటే శ్రీ రామారావు జ్ఞాపకం వస్తారు. ఇంత అభిమానం దక్కుతుంటే మంత్రులైతే రారు. ముఖ్యమంత్రులైతే రారు. ప్రజల హృదయంలో స్థానం సంపాదించుకున్నవారికి ఇంకేమి కావాలి. అందువల్ల ప్రతివారు ప్రజా హృదయంలో కొంత స్థానం సంపాదించుకోవాలి. అవకాశం యాల్లో అనేక పర్యాయాలు ఆయన ప్రజల పక్షాన లక్షలు సంపాదించి దానం చేశారు.

అయితే పిల్లలు బాగా చదువుకోవాలి. ఉపాధ్యాయులమీద రాళ్లు వేస్తే ఏమి లాభం. ముఖ్యంగా పేద పిల్లలు బాగా కష్టపడి చదువుకోవాలి. శ్రీ రామారావులాగా అందరు పైకి రావటానికి కృషి చేయాలి. అయితే అందరికి సినిమాలో చాన్సురాదు.

ప్రజలందరి ఆశీస్సులతో ఈ కళాశాలకు శ్రీ ఎన్.టి. రామారావు పేరు పెట్టుకున్నందుకు ఈ కళాశాల బాగా అభివృద్ధి కావటానికి కృషి చేయాలి.

ఈ నెల 16న కోదాడ వద్ద 1 లక్ష 14 వేల ఎకరాల మెట్ట పొలాలకు నీటిసరఫరా జరుగుతోంది. రెండు పంటలు పండించుకోవచ్చు.

నందిగామ ప్రాంతంలోకూడా మూడు నాలుగు వేల ఎకరాలకు నీరు అభిస్తుంది.

తుపాను వల్ల నష్టపడిన నష్టం కలిగింది. చెరువులు నష్టపడ్డాయి. పంటలు నష్టపడ్డాయి. గూడూరునుండి విశాఖపట్నం వరకు అనేక పంటలు దెబ్బతిన్నాయి. వరి కంబుర, పొగాకు మొదలైన పంటలు బాగా దెబ్బతిన్నాయి. మొన్న తుపానుకు జరిగిన నష్టానికి భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 18 కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే చాలామందికి సహాయం అంది ఉండాలి. అందనివారికి తప్పక అభిస్తుంది. 69వ సంవత్సరంలో ఈ రాష్ట్రానికి వచ్చిన ఇబ్బందికలలోకూడా వూహించలేదు. తెలంగాణా ఉద్యమం ఒకటి లేవదీసి కందరు నాయకులు ప్రజలను మభ్యపెట్టారు. అది ఇప్పుడు కొంచెం సద్దుమణిగింది. ఇప్పుడు ఈ ఇబ్బందిని ఎదుర్కొని ముందుకు పోవటానికి పంచాయితీలు, సమితులు, మున్సిపాలిటీలు, పరిషత్తులు, శాసనసభ్యులు అందరు కలసి కృషి చేయాలి. ప్రజాస్వామికం అని కేకలు వేసినంత మాత్రాన ప్రజాస్వామికం వర్ధిల్లదు. సంఘంలో వస్తున్న మార్పు మూలి ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు రూపొందించగలిగితేనే ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతుంది. ఏ సంఘం అయితే స్తంభించిపోతుందో ఆ సంఘానికి పోషణం లేదు. సంఘం ఒక క్రమశిక్షణతో, ఒక కట్టుబాటులో కపి చేసి పుడితే సంఘం రక్షింపబడుతుంది.

ఆంధ్రప్రభుత్వం అన్ని రంగాలలో ముందడుగు వేసింది. ఈ క్షణంలో కూడా ప్రజలందరు ఆలోచించుకుని నిర్ణయం చేసుకోవాలి. ఒక నూతన శకం ప్రారంభమయింది. పేద ప్రజలకు, చిన్న రైతులకు మధ్యతరగతి ప్రజలకు సహాయం చేసే కార్యక్రమం రూపొందించాలి. మధ్యతరగతి ప్రజల భూమి హక్కులు ఎక్కడికి పోవు. ఇప్పటికే 13 లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టాం. వచ్చే సంవత్సరంలో మరో 7 లక్షల ఎకరాల పంచిపెట్టబోతున్నాము.

ముందడుగు వేయగల ప్రజలు భారతదేశములో ఆంధ్రులే. అందరు ఆలోచించండి. చర్చించండి. వాగ్వివాదం చేయండి. ఒక నిర్ణయానికి రండి. వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి సాధించి, ప్రజలందరి అభివృద్ధికి తగిన కార్యక్రమాలు రూపొందించి వాటిని అమలుజరపటానికి ఏకోన్ముఖంగా కృషి చేయాలి" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీఅడుసుమిల్లి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

ఉదయం శ్రీ రామారావుకు అఖండ స్వాగతం లభించింది. కళాశాల వరకు పూలతో గింపుగా ఆయనను తీసుకువెళ్లారు. శ్రీ వి.ఆర్.జి.కె.ఎం. ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు.

ఈ ఉత్సవానికి అనేకమంది ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు.

శ్రీయుతులు అంబటిబ్రాహ్మణప్రసాద్, ఎం.పి., టి. లక్ష్మీకాంతమ్మ ఎం.పి., కోదండరాము రెడ్డి డి.ఆర్.వో., మేడూరి నాగేశ్వరరావు (గుంటూరుజిల్లాపరిషత్ అధ్యక్షులు), శాసన సభ్యులు శ్రీయుతులు జి. రామస్వామిరెడ్డి, రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి, మరుపిళ్ల చిట్టి, శాసనమండలి సభ్యులు శ్రీ లక్ష్మీకాంతం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు శ్రీ వి. శివరామకృష్ణ మొదలగువారు హాజరైనారు.

"గుర్నాంసింగ్ ప్రకటన దురదృష్టకరం"

ప్రధాని వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 11 చండీఘర్ విషయంలో బెదరింపులు పనిచేస్తాయని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ చేసిన వ్యాఖ్య దురదృష్టకరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

అకాలీ ఎం.పి.లు. ఎం.ఎల్.ఎ.ల రాజీనామా

చండీఘర్ సమస్యపై

అమృత్‌సర్, జనవరి 11 చండీఘర్‌ను పంజాబ్‌లో చేరాలని ఒత్తిడి చేసేందుకు అకాలీదళ ఇచ్చిన అదేశాన్ని పురస్కరించుకుని పార్లమెంటులోని అకాలీ సభ్యులు అందరూ, పంజాబ్ శాసన సభలోని 55 మంది అకాలీ సభ్యులు తమ రాజీనామా పత్రాలను పంత్ ఫతేసింగ్‌కు సమర్పించారు.

శిరోమణిగురు ద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షులు సంత్ చరణ్‌సింగ్ నేడు ఈవిషయాన్ని తెలియజేశారు.

సభలు - సమావేశాలు

ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు గాంధీనగర్‌లోని శ్రీకాకాని టీచర్ గిల్డ్ హాల్‌లో కవిరాజు త్రిపురనేని రామస్వామి వర్ధంతి సభ జరుగనుంది. ఈ వందర్భంగా శ్రీ రావి శ్రీనివాసరాయణ వ్రాసిన రెండు నవలలను శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, శ్రీ ఆవుల సాంబశివరావు కృతి సమర్పిస్తున్నారు.

ప్రధానికి అసలు ఏ విధానం లేదు

రామ్ సుభాగ్ సింగ్ విమర్శ : గుప్తా ప్రభుత్వాన్ని పడగొట్టే యత్నం నెరవేరదని పరటన

వారణాశి, జనవరి 11 : ఉత్తరప్రదేశ్‌లో గుప్తా మంత్రివర్గాన్ని పడగొట్టేయటం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా విఫలం కానున్నాయి. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెసు వాదుకుడు డా. రామ్‌సుభాగ్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగం ద్వారా శాసన సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఒక ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్‌లో ప్రయత్నం ఒకటి పెట్టారని కూడా రామ్‌సుభాగ్‌సింగ్ నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆరోపించారు.

ప్రధానమంత్రి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షురాలుగాను, ఆర్థిక మంత్రిగాను పనిచేస్తున్నారు. అదే సమయంలో పరిపాలనను కూడా పర్యవేక్షిస్తున్నారు. అదే పద్ధతిని పాటించవలసిందేనని, అయితే ఆ పద్ధతి వల్ల, వెనుకబడిన జిల్లాలు, అజంఘర్, మీరాపూర్, వారణాసి జిల్లాల ప్రజల పరిస్థితులు బాగుపడాలనే ఆయన అన్నారు.

"ఈ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన డబ్బు మంజూరు చేస్తే కాదనేవారు ఎవరూ లేరు. ఆ పని జరగడం లేదు, అవసరమైన కనీసం లక్షలాది రూపాయలు దుబారా చేయడం జరుగుతుంది" అనికూడా డా. సింగ్ చెప్పారు.

శ్రీమతి గాంధి విధానం ఏదీ నిర్ణయించుకోవడమని డా. సింగ్ విమర్శించారు. "అసలు ఆమెకు ఏ విధానం లేదని చెప్పడం నా అభిప్రాయం కూడా కాదు" అని ఆయన పేర్కొన్నారు.

"శ్రీమతి గాంధి మంత్రివర్గాన్ని, పరిపాలన వ్యవస్థనైతే ఏమార్చగలిగారు. కేంద్రంలో ఒత్తిడి వల్ల ఎన్నికలు జరగనివి అని పేర్కొనగలరేమో కూడా సింగ్ చెప్పారు.

"పోటీలను ఎదుర్కొనడానికి మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం. మే ప్రజల సమస్యల కోసం అహర్నిశలు పనిచేస్తాం. ఎన్నికలు జరిగితే అంత మంచిది" అని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిని బట్టి కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు కావాలనీ, అయితే మధ్యంతర ఎన్నికల అవసరం ఈ పరిస్థితి కలగజేస్తుందనీ, ఒక ప్రశ్నకు జవాబుగా డా. సింగ్ చెప్పారు.

దేశంలో రాజకీయ పరిస్థితిని వివరిస్తూ డా. సింగ్ ఇలా అన్నారు : "పరిస్థితి అంత స్పష్టంగాలేదు. దేశంలోని కొన్ని భాగాలలో అరాజకత్వానికి పరిస్థితులు చేరువ. అవి మరుగుపడాలి. శాంతి, భద్రతల పరిస్థితి బాగుపడాలి. ప్రధానమంత్రి బలంగా పనులేవీ చేయకపోవడానికి కారణాలేమిటో తెలుస్తూనే ఉన్నాయి"

ఇందిర ప్రభుత్వం కూలసాగాలి

— శ్రీ కరుణానిధి

నాగర్‌కోయిల్, జనవరి 11 : ప్రజాస్వామ్యాన్ని లక్ష్యించే రీతిని పని చేస్తున్నదని విమర్శల దాడి కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం కి సమర్థనీయ మయినదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి గత రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

నాగర్‌కోయిల్ పురపాలకసంఘంవారు యేసు పౌర సన్మానం సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ కరుణానిధి డి.ఎం.కె. శ్రీమతి ఇందిరాగాంధికి సున్నితమైన విమర్శలు కారణం వివరించారు.

మధ్యలోనుండి తమ పార్టీ నిరాకరించిన పక్షములో ప్రజాస్వామ్యమే తీవ్ర ప్రమాదంలో చిక్కుకుని ఉండేది, అన్నారు శ్రీ కరుణానిధి.

ఇజేల్ స్థావరాలపై ఈజిప్టు దాడి

కైరో, జనవరి 11 ఈజిప్టు బాంబర్ విమానాలు నిన్న ఇజేలీ బాక్సిమిలీ ప్రయోగ స్థావరంపై దాడిచేసి, ధ్వంసంచేసినవి అధికార ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఈ విమానాలు ఇజేలీ సైనిక స్థావరాలపైన విమాన విధ్వంసక స్థావరాలపై (నూయజ తూర్పు కోస్తాలో) కూడా బాంబులు వేసినట్టు ఆయన చెప్పారు.

ఈ స్థావరాలు రాస్ సుద్దర్ ప్రాంతంలో వున్నట్టు ఆయన వెల్లడించారు.

ఈజిప్టు ఇంత పెద్ద ఎత్తున విమాన దాడి జరపడం ఇదే ప్రథమం. ఈజిప్టు విమానాలన్నీ సురక్షితంగా తమ స్థావరాలకు తిరిగి వచ్చినట్టు ఆ ప్రతినిధి తెలిపారు.

ఇది ఇలా వుండగా ఇజేలీ స్థావరాలపై దాడి జరుగుతున్నసమయంలో రెండు ఈజిప్టు బాంబర్లను ఇజేల్ కూల్చివేసిందని ఇజేల్ సైనిక ప్రతినిధి పేర్కొన్నట్టు రెటర్ ఏజన్సీ వార్త అందినది.

80 మంది గల పడవ బోల్తా

గలంతు అయినవారి సంఖ్య తెలియనిస్థితి

టైయాట్సిల్ (ఈస్టిఫర్), 80 మంది కన్నా ఎక్కువమంది ప్రయాణం చేస్తున్న ఒక పడవ పునర్దివిపద్ద తలక్రిందులైంది. ఈ సంఘటన మొన్న జరిగింది.

ముగ్గురు మునిగిపోయినట్లు తెలిసింది. కాని అధికార పూర్వకంగా నమోదు అయిన ప్రయాణీకులు 35 మంది మాత్రమే కావడంవల్ల ఎంతమంది గల్లంతు అయ్యారో స్పష్టంగా తెలియదు. 35 మంది ప్రయాణం చేయవలసి వున్న పడవలో 80 మందికిపైగా ఎక్కించారు.

వచ్చేఏడాదిలో పరిమిత ఆస్తులపై పరిమితి

కొత్త కాంగ్రెస్ నిర్ణయాల అమలు గూర్చి కేంద్రమంత్రి గోవిందమీనన్ వివరణ

మద్రాసు, జనవరి 11 : "ముందికివాడలను నిర్మూలించేందుకు, మధ్య తరగతి ప్రజలకు మంచి ఇళ్లు అభివృద్ధిచేసేందుకు, అద్దెకు ఉన్నవారు ఇళ్లు సంపాదించుకోగలిగేందుకు" పట్టణాలలో ఆస్తులపై గరిష్ట పరిమితి విధించడం ఒకటని కూడా ఆయన ఉత్తర మద్రాసు జిల్లా కాంగ్రెసు సంఘం (కత్తి) ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసుపార్టీ అవడిలో తన సోషలిస్టు లక్ష్యాలను ప్రకటించిందనీ, ఆ లక్ష్యాలను అమలుచేయాలని గత నెల బొంబాయిలో నిశ్చయించిందనీ శ్రీ గోవిందమీనన్ తెలియజేశారు.

కాంగ్రెసుపార్టీ విఫలమైనట్లయితే, దవర్జన్య కాండకు పాల్పడేవారిని పైచేయి అవుతుందనే విషయం గ్రహించవలసిందిగా సిండికేట్, స్వతంత్రపార్టీ, జనసంఘాలను శ్రీ గోవిందమీనన్ కోరారు.

జనం దవర్జన్యానికి దిగి, సక్రమైన మార్గం అనుసరించడం మనకు ఇష్టంలేదు, మనం ప్రజాస్వామ్యానికి అనుగుణంగా పార్లమెంటరీ పద్ధతులలో, శాంతియుతంగా, రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించదలచాం లక్ష్య నిర్ణయం జరిగిపోయింది. దానిని సాధించే వరకు కాంగ్రెసుపార్టీ విశ్రమించదు" అని ఆయన అన్నారు.

శ్రీ జస్టీస్‌రాసా అధ్యక్షుడుగాను, శ్రీమతి ఇందిరాగాంధి పార్లమెంటరీ విభాగం నాయకురాలుగాను ఉన్నదే భారత జాతీయ కాంగ్రెసు అనీ, సిండికేట్ నాయకత్వాన నడుస్తున్నదనీ కూడా శ్రీ గోవిందమీనన్ చెప్పారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం ప్రయత్నించి, శ్రీ ఎన్. సంజీవరెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించిన పార్లమెంటరీ బోర్డు పార్టీ నియమావళి ననుసరించి ఏర్పడిందికాదనీ, అది కేవలం వ్యవహారం కోసం ఏర్పడింది మాత్రమేనని శ్రీ గోవిందమీనన్ అన్నారు. కార్యవర్గంలోగాని, ఎ. ఐ. సి. సి లోగాని, ప్రతినిధుల సభలోగాని సిండికెట్‌కు మెజారిటీ లేదు గనుకనే అభ్యర్థిని నిర్ణయించేందుకు అది పార్లమెంటరీ బోర్డును ఆశ్రయించిందని శ్రీ మీనన్ వివరించారు.

అంతకుముందు శ్రీ సి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, శ్రీమతి గాంధి అభ్యుదయ మార్గాన్ని అనుసరిస్తున్నందువల్లనే ప్రజలు అమె నాయకత్వాన్ని బలపరుస్తున్నారనీ, అమె నాయకత్వం క్రింద ఉన్న కాంగ్రెసు పార్టీకి సోషలిస్టు నిర్ణయాలను అమలుపరచే శక్తి ఉన్నదని వారికి తెలుసునని అన్నారు. జన సంఘం, స్వతంత్రపార్టీల వైపు మొగ్గుచూపే సిండికేట్ కాంగ్రెసు తాను అభ్యుదయవాదిని ఎలా చెప్పుకోగలుగుతుంది ? అని ఆయన ప్రశ్నించారు.

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ప్రసంగిస్తూ, శ్రీమతి గాంధిపై శ్రీ కామరాజుకు కలిగిన అగ్రహం వల్లను, కేంద్రంలో అమె ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాల వల్లను పార్టీలో చీలిక వచ్చిందనీ అన్నారు.

చండీఘర్‌పై నిర్ణయం వాయిదా

(1 వ పేజీ తరువాయి)

పనిచేస్తాయని రెండు మూడు రోజుల్లో మీకే తెలుస్తుంది.

ఆయన తమ ప్రకటనను వివరించలేదు

ప్రధానికి రణధీర్ సింగ్ సూచన

పంజాబ్‌లో గందరగోళ స్థితి సృష్టించడానికి ఆయుధాలపై ఉన్న శక్తులను ప్రేరేపించి లాభపడేయడానికి, పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించవలసిందని, పార్టీనాయకుడు శిరోమణి పార్లమెంట్ సభ్యులు చౌధురి రణధీర్‌సింగ్ నేడు ప్రధానికి సూచించారు.

చండీఘర్ సమస్యకు గల హక్కులను పరిష్కరించడానికి ఆయుధాలతో నిరాహార దీక్ష ప్రారంభించి నేటికి అయిదురోజులు. తరువాత ఆయన దీక్ష కొనసాగుతున్నది.

హర్యానా కోరికకు మద్దతుగా తెలుపుతూ పలువురు హర్యానా ప్రజలు నిన్న 24 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఆత్మాహుతి : చనన్‌సింగ్ సిద్ధం

అమృతసర్, జనవరి 11 చండీఘర్ సమస్యపై సంత్ ఫతేసింగ్ ఆత్మాహుతి చేసుకున్న అనంతరం, తాము ఆత్మాహుతి చేసుకోనగలమని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘం (శిక్కుల అత్యున్నత మత సంస్థ) అధ్యక్షుడు సంత్ చనన్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రపంచ శిక్కు మహాసభలో ప్రకటించారు.

పంచాయితీ 'ప్రాంతాల' భూమి అభివృద్ధి బ్యాంకులు

తమిళనాడులో 373 ఏర్పాటుకు నిర్ణయం

నాగర్‌కోయిల్, జనవరి 11: రాష్ట్రంలోని పంచాయితీ ప్రాంతాలలో వచ్చే రెండేళ్లలో 373 భూమి అభివృద్ధి బ్యాంకులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న రాత్రి తెలియజేశారు.

ఇక్కడకు ఐదు మైళ్ల దూరంలోని ఎలుమోజీ వద్ద భూమి అభివృద్ధి బ్యాంకుకు ప్రారంభోత్సవం జరుపుతూ, ఇలాంటి బ్యాంకులు అప్పుడే 50 ఏర్పాటు అయ్యాయనీ, వచ్చే ఏడాది మరో వందకు పైగా ఏర్పాటు కాగలవనీ కూడా శ్రీ కరుణానిధి తెల్పారు.

రాష్ట్రంలో మందటివి పథకాల అమలుకు గాను కేంద్ర ప్రభుత్వం జీవితబీమా సంస్థ ద్వారా రు. 13 కోట్లు మంజూరు చేసిందనీ, ఇందులో రు. 3 కోట్లు ఈ ఏడాదికే కేటాయించడం జరిగిందనీ కూడా ఆయన చెప్పారు.

హంగరీ ఆటగాడు గులియాస్‌కు టెన్నిస్ ఛాంపియన్ షిప్

జూనియర్స్ పోటీలో శశిమీనన్ గెలుపు : అఖిల భారత టెన్నిస్ పోటీల ఫలితాలు

విశాఖపట్నం, జనవరి 11: ఇక్కడ జరుగుతున్న అఖిలభారత హార్డ్‌కోర్టు టెన్నిస్ పురుషులు సింగిల్స్ ఫైనల్స్‌లో నేడు గులియాస్ (హంగరీ) మహిళల్లో(రష్యా) పై 3—6, 6—4, 6—0 స్కోరుతో గెలుపొంది చాంపియనుషిప్‌ను చూరగొన్నారు.

శశిమీనన్, విజయు అమృతరాజను వోడించి జూనియర్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాడు. శశిమీనన్ మొదటి సెట్‌లో వోడిపోయాడు కాని తర్వాత వరుసగా రెండు సెట్లు గెలుచుకున్నాడు.

పురుషుల డబుల్స్ పోటీలో శశిమీనన్, అమరేంద్రసింగ్‌లు, హెచ్. ఎల్. దాస్, తపారాపై వాకోవర్ చేశారు. గులియాస్, ఇవాసాకీలు గౌరవ మిశ్రా, బలరాంసింగ్‌లపై 6-4, 11-9 స్కోరుతో గెలుపొందారు. ప్రేమ్‌జిత్‌లాల్, ఎన్. పి. మిశ్రాలు మల్లయ్య నాగర జాకాపులను 6-0, 6-1 స్కోరుతో వోడించారు.

జూనియర్ సింగిల్స్ పోటీ ఫైనల్స్‌లో శశిమీనన్, విజయు అమృతరాజను 3-6, 7-5, 7-5 స్కోరుతో వోడించాడు.

జూనియర్ డబుల్స్ సెమిఫైనల్స్‌లోభాను మూర్తి, చిరదాస్‌ముఖర్జీలు, రోయప్ప గోస్వామిలను 6-3, 6-4 స్కోరుతో వోడించారు.

గ్రీల సింగిల్స్ సెమిఫైనల్స్‌లో శుక్లాజ్ ఇనోహాను 3-6, 9-7, 6-1 స్కోరుతో వోడించారు. మిశ్రాలి, నిరూప వసంతను 7-5, 6-4 స్కోరుతో వోడించారు.

పురుషుల సింగిల్స్ సెమిఫైనల్స్ పోటీలో ప్రేమ్ జిత్‌లాల్, ఇవానికోస్ 6-4, 9-7 స్కోరుతో గెలుపొందాడు. మూర్తివిల్లీ, ఎన్. పి. మిశ్రాను 4-6, 7-5, 6-1 స్కోరుతో వోడించారు. మహిళల సెమిఫైనల్స్‌లో బాలే, గులియాస్ చేతిలో ఓడిపోయాడు.

శ్రీమతిగాంధీతీవ్రవాదధోరణుల వల్ల దేశంలో అరాచకంతప్పదు

— అశోక్ మెహతా హెచ్చరిక

కలకత్తా, జనవరి 11 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి తీవ్రవాద ధోరణులు దేశంలో అరాచకానికి, అల్లకల్లోలానికి దారితీస్తాయని కాంగ్రెస నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలోను, కాంగ్రెస్ భవన్‌లో జరిగిన యువజన సమావేశంలోను శ్రీ మెహతా మాట్లాడుతూ శ్రీమతిగాంధి తన నాయకత్వాన్ని నిరూపించుకోడానికి చేస్తున్న ప్రయత్నంలో రాజకీయ పార్టీలను చిన్నాభిన్నం చేయడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు.

మత, ప్రాంతీయ తత్వాలను ప్రధాన మంత్రి ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ, డి. ఎం. కె., అకాలీ దల్, ముస్లిం లీగ్‌లను శ్రీమతి గాంధి మద్దతు జాతీయ లక్ష్యానికి గొడ్డలిపెట్టు అనీ, మనం ఆశించిన లక్ష్యాలను జాతీయతాభావం లేకుండా సాధించలేమనీ అన్నారు.

• హోమియోపతి పుస్తకములు •

[1] హోమియోపతి పరిచయ గ్రంథము :— రచయిత శ్రీ చెల్లిబోయిన రాజగోపాలరావు, బి.ఏ., హోమియోపతి వైద్యము నేర్చుకొనువారు మందుగా చదవవలసిన పుస్తకము. అందరికి అందుబాటులో నుండును. వెల రు. 6/— పోస్టేజి అదనము.

[2] హోమియోపతి గైడ్ :— రచయిత శ్రీలంకా లక్ష్మీనరసింహారావు, ఎం. "బి" క్లాసు రిజిస్ట్రేషనుకై ఆంధ్ర హోమియోపతిక్ అసోసియేషన్, హైదరాబాదు వారికి పంపవలసిన పరీక్షలకు చదువుతున్న విద్యార్థులకు హోమియోపతి విద్యాభిమానులకు, వైద్యులు చేయు వారికి సూక్ష్మ విక్రయ ఉపయోగించుకుంటారు. వెల: రు. 10/— పోస్టేజి అదనము.

పై పుస్తకములు యేవి కావలసినను, వెల మందుగా M. O. చేయవలసి పోస్టేజి మేమే భరించి ఒక కాపీ రిజిస్టరు పోస్టులో పంపగలము.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోలాజీ,
6, స్ట్రాంగర్ స్ట్రీట్. మద్రాసు — 1.

సంక్రాంతి పండుగ వచ్చుచున్నది!

10% ప్రత్యేక తగ్గింపు
అన్ని రకాల సిల్కు-
మరియు నూలు బట్టలమీద
15-1-1970 తేదీ వరకు
యివ్వబడును.

హాండ్ లూమ్ హౌస్
9, రత్తన్ బజార్, మద్రాసు-3.

* ఆదివారము కూడా తెరచియుండబడును.

కాకినాడ మునిసిపాలిటీ

నోటీసు

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల

ఆక్షయాంకం 81 (2) ప్రకారం నోటీసు

కాకినా

కందమూలాలతో గిరిజనుల జీవనం

విశాఖ ఏజెన్సీలో మారుమూల ప్రాంతాల పరిస్థితి : మంత్రి జి సి. వెంకన్న వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 11 : శ్రీకాకుళం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనుల జీవన పరిస్థితి కంటే విశాఖపట్నం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల జీవన పరిస్థితి మెరుగుగా ఉన్నదని లేదు పరిశ్రమలమంత్రి శ్రీ జి. సి. వెంకన్న పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం వారు చేపట్టారు.

ఉభయ జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో పర్యటించి శ్రీ వెంకన్న నిన్న యిక్కడకు తిరిగి వచ్చారు.

పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరుతో కలసి విశాఖపట్నం జిల్లాలోని పెద్దకి ఏజెన్సీ ప్రాంతాలలో తాము పర్యటించామని మంత్రి శ్రీ వెంకన్న పేర్కొన్నారు. గిరిజన పరిస్థితులను పర్యించామన్నారు. పర్వతసానువు అందు ఉండేవారికి లోపలి ప్రాంతాలలో నివసిస్తున్న వారికి జీవన పరిస్థితులలోను, సంస్కృతిలోను ఎక్కువగా వ్యత్యాసం కలదని చెప్పారు. సానువులలో నివసించే గిరిజనులకు పట్టణ ప్రాంతాల వారితో సంబంధం ఉంది. వారు రోడ్డు వసులలో నివసిస్తున్నవారు. లోపలి ప్రాంతాలలో నివసించేవారు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్నారు. వారికి పని లేదు. అందువల్లనే జీవన పరిస్థితిలో వ్యత్యాసం రావడానికి ముఖ్య కారణమని మంత్రి అన్నారు.

పర్వతసానువులలో నివసించే గిరిజనులు రెండు పూటలు రాగిగంజి త్రాగుతున్నారు. లోపల ప్రాంతాలలో నివసించే గిరిజనులు ఎక్కువగా కందమూలాలు, ఫలాలు తిని జీవిస్తున్నారు. ఎప్పుడన్నా రాగి గంజి త్రాగడం జరుగుతున్నది.

అయితే అరకు లోయలోని గిరిజనుల పరిస్థితి మెరుగుగా ఉంది. కొంతవరకు నీటి ధారణ కూడా వరవాలేదు. రాగి గంజితో టు వారు అన్నం కూడా తినడం నేర్చుకున్నారు. వ్యవసాయిక భూములు ఉన్నాయి. కొందరు పట్టుపరిశ్రమలో నిమగ్నులయినారు. గిరిజనుల కోసం అక్కడ పట్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రం కూడా వుంది.

గిరిజనులు జీవన పోరి సమకూర్చుకోవడానికి వారికి భూములు కే గాయించడం, పహాకర రంగంలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పడం చేయాలని అన్నారు. జెర్సీ ఆవులను, ముర్రా గేదెలను పెంచడం చేయడం ద్వారా పాడి పరిశ్రమను పెంపొందించవచ్చు నన్నారు. ఆ పాడు ప్రభుత్వం పట్టణ ప్రాంతాల వారికి చేరడానికి ఏర్పాట్లు చేయవచ్చు. గొర్రెలు, జెర్సీ ఆవులు, గేదెలు పెంపకానికి కూడా ఆ ఏజెన్సీ ప్రాంతాలు అనువయినవి.

శ్రీకాకుళంజిల్లాలో పలేవే విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి కూడా పథకాలు రూపొందించి అమలు పరచవచ్చునని మంత్రి అన్నారు. అందుకు నియమించే అధికారి గిరిజనుల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి కృషి చేయవచ్చు. ఇందు నిమిత్తం శ్రీకాకుళం జిల్లాలో పలేవే రాష్ట్రప్రభుత్వం తగిన నిధుల కేటాయించవచ్చు.

పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు, గిరిజన సంక్షేమ డిప్యూటీ కలెక్టరు, సబ్ కలెక్టరు వెంట రాగా శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో మంత్రి పర్యటించారు. బాగా మారుమూల ప్రాంతాలను కూడా ఆయన సందర్శించారు. ఆ ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టనుంది. గిరిజన సంక్షేమ డిప్యూటీ కలెక్టరు బాగా కృషి చేస్తున్నారు.

డిప్యూటీ కలెక్టరు అనేక పథకాలను ప్రవేశపెట్టారు. రెండు పథకాలను నెలలో అమలు పరచడం జరిగింది. నాలుగు వందల ఎకరాలు సాగులోకి వస్తుంది. అనేకమంది గిరిజనులకు భూములు యిచ్చారు. పట్టాలు యిచ్చారు. వారికి వ్యవసాయ పరికరాలు, ఎద్దులు కూడా యిచ్చారు. కొన్ని కొత్త చెరువులు ఏర్పాటు చేశారు. గండ్లు ఏడిన చెరువుల మరమ్మతు చేశారు. ఆశ్రమ పాఠశాలల ప్రారంభించారు. విద్యార్థులకు ఉచిత వసతి, తిండి, వస్త్ర సౌకర్యం ఉంది. రెండు వడ్రంగం శిక్షణ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఇరిగేషను పనుల కాంట్రాక్టు గిరిజన కార్మిక సహకార సంఘాలకు యిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖవారు మహిళలకు చీరెలు, బాలలకు దుస్తులు యిచ్చారు.

గిరిజనులకు బొమ్మలతయారీలో గల నైపుణ్యానికి ముగ్ధులయినామని మంత్రి చెప్పారు. సహకారరంగంలో లఘుపరిశ్రమలను ప్రారంభించడానికి అనేక రకాల మండి పదార్థాలు ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమవుతాయి.

ఏజెన్సీ ప్రాంతాలకు ఎక్కువ విధులు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతామని మంత్రి శ్రీ వెంకన్న చెప్పారు.

ఏజెన్సీ ప్రాంతాలలో యింకా ఎక్కువ పారిశ్రామిక, ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించవలసిన అవసరం ఉంది.

తుని తాలూకా గ్రామోద్యోగుల సంఘం

తుని, జనవరి 11: తుని తాలూకా గ్రామోద్యోగుల సంఘం వార్షిక మహాజన సభవారు శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశమైనారు. దీనిలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు వి.ఎస్.ఎస్. ప్రకాశరావు అధ్యక్షులు, జి.వి. సత్యనారాయణ ఉపాధ్యక్షులు, కె. సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి, వి.వి. పాండ్. శరభరాజు సంయుక్త కార్యదర్శి, డి. వెంకటరాయుడు ప్రచార కార్యదర్శి.

విజయవాడలో బాలభటుల, గైడ్లశిబిరం ముగింపు సమావేశంలో నిన్నాడ వందనాన్ని స్వీకరిస్తున్న గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్



వరంగల్లు జిల్లా దళం నాయకురాలికి గవర్నరు షీల్డు బహూకరిస్తున్న దృశ్యం.

కొండా లక్ష్మణ్‌కు ఆహ్వానం సమస్య

తమ ప్రకటనపై చెన్నారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: తెలంగాణా ప్రజాసమితి మహాసభకు శ్రీ కొండా లక్ష్మణ్‌ను ఆహ్వానించడం గూర్చి పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తాము చెప్పిన దానిని వివరిస్తూ ప్రజాసమితి అధ్యక్షులుగా ఎన్నికైన డా. ఎం. చెన్నారెడ్డి నిన్న రాత్రి ఒక ప్రకటన చేశారు.

శ్రీ లక్ష్మణ్ తెలంగాణా ప్రజాసమితితో స్వయంగా సంబంధాలు త్రెంచుకున్నదున తయనకు ఆహ్వానం పంపే ప్రశ్న ఉదయించదని మాత్రమే తాము చెప్పామని, ఈ పరిస్థితులలో ఆయనకు ఆహ్వానం పంపినట్లయితే చిరాకు కలుగవచ్చునని డా: చెన్నారెడ్డి పేర్కొన్నారు.

అయితే మిగతావారితోపాటు శ్రీ లక్ష్మణ్‌కు కూడా ఆహ్వానం పంపబడినట్లు ఆ తరువాత తెలుసుకున్నామని, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణ, శ్రీ ఎస్. బి. గిరి గుప్తువారందరూ సాయంత్రం స్వయంగా వెళ్ళి శ్రీ లక్ష్మణ్‌కు ఆహ్వానం అందజేశారని కూడా డా: చెన్నారెడ్డి తెలియజేశారు.

సికింద్రాబాద్ సమితి సభ్యుల నిరసన

తెలంగాణా ప్రజాసమితి మహా సభకు శ్రీ కొండా లక్ష్మణ్‌ను ఆహ్వానించేది లేదు. డా: చెన్నారెడ్డి చేసిన పత్రికా ప్రకటన పట్ల నిరసన తెలుపుతూ సికింద్రాబాదు ప్రజాసమితికి చెందిన 27 మంది సభ్యులు సమిష్టిగా ఒక ప్రకటన చేశారు.

"ప్రత్యేక తెలంగాణా ఉద్యమ తొలిదశలో ఒకరిపై ఈ ప్రచ్ఛన్న యుద్ధధోరణి పట్ల, తెలంగాణా ప్రజాసమితిలో వ్యక్తిగత, నియంతృత్వధోరణులప్రతిబింబించడం పట్ల మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం"అని వారు తెలియజేశారు.

సమిష్టిప్రకటనపై సంతకాలు చేసిన వారిలో కొందరు: శ్రీ ఎం. రామచంద్రయ్య (డ్యూటీ మేయర్) శ్రీ ఎం. వెంకటేశం (మాజీ డ్యూటీ మేయర్) శ్రీ వై. వెంకయ్య (మాజీ డ్యూటీ మేయర్) శ్రీ ఎం. బి. కుమార్ మున్సిపల్ కార్పొరేటర్ డా: డి. రామానంద్‌రావు, శ్రీ కవియర్ తెలంగాణా మహాసభ ప్రచారసంఘం కన్వీనర్.

మంత్రి శ్రీ పెరుమాళ్లు

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ పెరుమాళ్లు 10 వ తేదీన విజయవాడకు బయలుదేరి వెళ్లారు. అక్కడనుంచి పాలకొల్లు వెడతారు. మరురోజు నిడదవోలు పౌరజనవాడలు చూస్తారు. 12 వ తేదీన కొవ్వూరు వెడతారు. అక్కడనుంచి పాలకొల్లు వెడతారు. 16 సాయంత్రం రాజధానికి తిరిగి వస్తారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు 12 వ తేదీన కరీంనగర్‌కు బయలుదేరి వెడతారు. మరురోజు కోరుట్లలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు. పెద్దపాగు వంతెనకు ప్రారంభోత్సవం చేస్తారు. నాటి సాయంత్రం హైదరాబాదుకు వస్తారు.

సంచార అనుపత్రులు నెలకొల్పేందుకు కృషి

సంచార శిక్షణ సేవా విభాగాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ సూచన

బొంబాయి, జనవరి 11 : సంచార అనుపత్రుల స్థాపనకు ముందుజాగ్రత్తగా ఒక వైద్య కళాశాలను నిర్మించి అక్కడ సంచార శిక్షణ, సేవా విభాగాన్ని నేషన్ల్ లాబ్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షా మొన్న శుక్రవారం వైద్య కళాశాలలో స్నాతకోపన్యాసంలో మాట్లాడుతూ, సంచార శిక్షణ, సేవా కేంద్రం ప్రయోగం విజయవంతమైతే, అధికంగా నిధులు లభ్యమైతే సంచార అనుపత్రిగా ఈ విభాగాలను విస్తరించవచ్చునని, తర్వాత పెక్కు అనుపత్రులను నెలకొల్పవచ్చునని అన్నారు.

ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సూచన చేయాలని. ఈ విభాగాలకు అవసరమైన సహాయాలు, గుదారాలు, ఇతర సౌకర్యాలను అందజేయాలని, అవి మంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా నిర్వహించబడేందుకు తగిన సౌకర్యాలు కలిగించాలని ఆయన అన్నారు.

---:o:---

20 మంది సభ్యులు మారితే ప్రభుత్వ పతనం

డా. డి. ఎస్. రాజు వివరణ

రాజమండ్రి, జనవరి 11:కొత్త కాంగ్రెసు పార్టి లోక్‌సభకు చెందిన సభ్యులు ఇరవై, రాష్ట్రానికి చెందిన పార్టి కాంగ్రెసులో చేరితే శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం పతనమవుతుందని పార్లమెంటు సభ్యుడు డా. డి. ఎస్. రాజు చెప్పిన దానిపై సమీక్షించి తెలుస్తున్నది.

దేశ భవిష్యత్తు విషయం తమ పార్టీ ఏకుక్క యోచిస్తున్నదని డా. రాజు చెప్పారు.

పోషింపాడుకు అదనంగా రు. 1 కోటి

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జనవరి 11 : ఈ సంవత్సరం వర్షాకాలం పోషింపాడు ప్రాజెక్టుకు అదనంగా రు. 1 కోటి కేటాయింపు లభించగలదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మొన్న శుక్రవారం చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమకాలువకు రు. 1 కోటి, తుంగభద్ర ఎగువ కాలువకు సుమారు రు. 20 లక్షలు లభిస్తాయి.

తుంగభద్రకు అదనపు నీరు వచ్చినందు మూలంగా, గుంటకల్లు పిల్ల కాలువ క్రింద జూన్ జరిగినాటికి మరికొన్ని వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది.

ఏప్రిల్ 15వ తేదీ వరకు నాగార్జునసాగర్ నీరు విడుదల చేయాలని నిర్ణయం జరిగినట్లు కూడా ఆయన చెప్పారు.

విద్యకు రు. 67 కోట్లు

అమరావతిలో హోం మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : చతుర్థ ప్రణాళికలో రాష్ట్రంలో విద్యకుగాను రు. 67 కోట్లు వెచ్చిస్తారని హోం శాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

నక్సలైటు ఉద్యమంలో చేరవద్దని అమరావతి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. స్వప్రయోజనం గల రాజకీయపార్టీల వల్ల తప్పు తోవతొక్కవద్దన్నారు.

ప్రశాంతమైన వాతావరణం కోసం కళాశాలలు పట్టణాలకు దూర ప్రాంతాలలో ఉండాలన్న అభిప్రాయాన్ని శ్రీ వెంగళరావు వ్యక్తపరచారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలపట్ల ప్రభుత్వం చాలా సానుభూతితో ఉన్నదని కొఠారి సంఘం సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరుకోట్ల రూపాయలు వ్యయం కాగలదని చెప్పారు. కష్టపడి చదువుకొని కళాశాల సత్సాంప్రదాయాల నిలబెట్టవలసినదిగా కోరారు.

గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ జి.వి. రత్నయ్య, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి కూడా ప్రసంగించారు. శాసనమండలి సభ్యుడు శ్రీ టి. పాంచజన్యం, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. పున్నయ్యలు కూడా మహా విశాఖిపోజరయినారు.

---:o:---

జనవరి 15న ప్రతిఘటన దినం

విద్యార్థులకు మల్లికార్జున్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11 : జనవరి 15న "ప్రతిఘటన దినం" జయప్రదంగా జరుపవలసిందని తెలంగాణా విద్యార్థి కార్యవర్గ సంఘం అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

సుల్తాన్‌బజారు క్లాక్‌టవరు వద్ద ఆ రోజు ఉదయం 11 గం.లకు జరిగే నిరసన సభలో విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు.

సికింద్రాబాద్‌లో విద్యార్థులు ఉదయం 10గంటలకు రాష్ట్రపతి రోడ్డు (కింగ్స్‌వే)లో నిరసన సభ జరుపుతారని ఆయన చెప్పారు.

జనవరి 15న తెలంగాణా బంద్ జరపాలని తెలంగాణా ప్రజలు, ప్రధానంగా జంటనగరాల పౌరులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

జనవరి 10, 11 తేదీలలో షాదీనగర్ (సికింద్రాబాద్)లో పెద్దపి నైజాం పద బాలభటుల ప్రధాన కార్యాలయం సమీపంలో తెలంగాణా ప్రజాసమితి రాష్ట్ర స్థాయి వార్షిక సమావేశంలో పాల్గొనవలసినదని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

మంగళవారం, జనవరి 13

హైదరాబాదు-ఎ

405.4 మీ

ఉ. 4.30 నాదస్వరం 6.00 సంక్రాంతి పాటలు 6.30 భక్తిరంజని 7.15 విజయవాడ వార్తలు 7.45 సంకీర్తనం 8.30 విజయవాడ వార్తలు

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 వద్యపఠనం 7.30 లలిత సంగీతం 8.00 మీరుకోరిన పాటలు 8.30 గానసుధ 9.15 భారత భారతి 9.30 మధుర స్మృతులు 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217. మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగంధగీత్ 7.00 కమలాబాయ్ పోత్‌దార్

మ. 2.00 తబ్లా 2.20 తబ్లా

సా. 8.25 వద్య సంగీతం 9.00 చిత్రపటాలు 10.00 కమలాబాయ్ పోత్‌దార్ 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 4.30 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 ఎస్. వి. గోవిందాచార్యుల 7.45 సంగీత శిక్షణ 8.30 వనితావాణి

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 పనిపదంటలు

సా. 5.30 ఎస్. వి. గోవిందాచార్యులు 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 7.15 పంటసీమలు 8.25 గానసుధ 9.15 భారత భారతి 9.30 హైదరాబాద్ వార్తలు 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.05 తిరుప్పావై 6.20 తుదిప్పాడల్‌గళ్ 6.35 అరుల్ వాక్కు. 6.45 సంగీతామృతం 7.30 నెహ్రూ, గాంధి 8.00 కల్లడకురిచి లక్ష్మి 8.30 త్యాగరాజ కీర్తనై నిళక్కం 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 పి. ఎస్. రాఘవరావు 10.30 పిలమాశై

మ. 11.55 మానిల పెయిదిగల 12.00 కె. లలిత వీణ 12.30 గురువాయూర్ 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వద్యగోష్ఠి.

సా. 5.30 సంగీత పాటము 5.45 పెల్లిపై 6.00 నిరాడు సంగీతం 6.05 మానిల పెయిదిగల్ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 పుస్తక సమీక్ష 8.15 కాస్తుకట్టి పత్రికం 8.45 జూపకం 9.15 మృదంగం 10.30 చిత్రగానం. 11.00 జనగణమన.

Grams: ECOELS Phone: 330

ఈస్ట్‌కోస్ట్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్ లిమిటెడ్

పోస్టుబాక్సు నెం 55 రంగయ్యగారి యిడు వీధి, కాకినాడ-1

స్వచ్ఛమైన, లగ్ మార్కు నేయబడిన పబ్లిబుల్ ఆయిల్స్ వేరుశనగ బుర్రి, నువ్వులు, ఆముదం, అవాలు, ప్రత్తిగింజలు, విగర్, మోవా, పొగాకు వగైరాలను, ఆయిల్ కేకు, శుద్ధిచేసిన నూనెలు, సోప్‌స్టాకు వగైరాలను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము. అన్ని ముఖ్య పట్టణములలోను స్టాకిస్టులు మరియు డీలర్లు నియమించబడుటకు అనుభవము, కెపిటల్ వనతులు వున్నవారికి ప్రాధాన్యమీయబడును. లట్టివారు రు 2/-లు చెల్లించి స్వంతచిరునామాగల స్టాంపులు అంటించిన కవరు జతపర్చి పంపిపొందిన నిర్ణీత ఫారములలో 10 ఫిబ్రవరి 1970 లోగా దరఖాస్తు చేసుకొనుట.

మేనేజింగ్ డైరెక్టర్.

కాగడా

అనన్య ప్రచారంగల సినిమా పక్షపత్రిక. పంచలవానికి మారుపేరు. ప్రతి 5, 20 తేదీలలో విడుదల. కాగడా శర్మ సంపాదకత్వం—స్వంత యాజమాన్యం. జనవరి 20 తేదీ సంచిక కాపీలకు ఏజెంట్లు త్వరపడాలి. రెండు రంగుల బ్లిట్జ్ గెటప్. 16 పేజీలు — 35 పైసలు. కాపీ 1 కి 50 పైసలు డిపాజిట్‌తో ఏజెంట్లు కావలసిన కాపీలకు వెంటనే ఆర్డర్లు పంపాలి. ఏజన్సీ కమీషన్ 25%. పైకంతో రాని ఆర్డర్లు గమనించబడవు. వి. పి. పద్ధతి లేదు. ఎక్కువ కాపీలకు పైకంతో నెల ముందుగా ఆర్డర్లు పంపగలవారికే ఏజన్సీ శాశ్వతపర్చడం జరుగుతుంది. ప్రతి సంచికకు వారం ముందుగా ఓల్డు పైకం పంపాలి.

సర్క్యులేషన్ మేనేజర్.

కాగడా, 13, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

సంక్రాంతి కి రోజుల్లో వచ్చేస్తున్నది.

మీరు మాచే యివ్వబడు

10% రిబేటు

Co-optex

కో-ఆప్ టెక్స్

చేనేత వస్త్రములను కొని పొందినారా. లేకుంటే స్టాక్ అయిపోయేలోగానే త్వరపడండి. షోరూము అన్నియు ఆదివారం పనిచేస్తాయి.

ది తమిళనాడు హాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,

ఎగ్మూరు, మద్రాస్—8. ఫోన్: 82121, 82122

ప్రెసిడెంట్: శ్రీ ఎస్. కె. నంబందన్, బి.ఏ., [ఎం.పి.]

'బర్కలీ నాకు తగినట్టిది- కమ్మని రుచి, ధారాళమైన పొగ కలిగినట్టిది,' అంటాడు రేలంగి

బర్కలీ త్రాగడం నిజంగా మహదానందదాయకం. మేలిరకం వర్జీనియా పొగాకులను నైపుణ్యంతో సమ్మిశ్రితంచేసి తయారుచేయబడినందునే అవి ఫిలిం స్టార్‌ల ప్రేమపాత్రమైనవి. కాగా బర్కలీ కమ్మని రుచి కలిగి, ధారాళమైన పొగ నిస్తుందనడంలో ఆశ్చర్యంలేదు.



చిత్రసీమకు ప్రియమైనది బర్కలీ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhulunagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad, Phone : Vijayawada 5667 & 5226.